
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 27 నవంబర్ 2025 15 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# పంచాయతీ "పోరు"షురూ..!






సూర్య, ముస్తాబాద్


సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు మహిళలకు రిజర్వేషన్లు జీవో నంబర్ 46 ప్రకారం గ్రామ జనాభా డేటా ఆధారంగా కేటాయించ బడ్డాయి. గ్రామ పంచాయితీల్లో రిజర్వేషన్లు మారడం వల్ల కొత్త వర్గాలకు నాయకత్వ అవకాశాలు లభించడం, ఆశావాహుల సంఖ్యను పెంచుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో సర్పంచ్ పోటీకి ఉపాధ్యాయులు, పట్టభద్రులు, పాత క్యాడర్ రాజకీయ నాయకులు స్వయం సహాయక సంఘ నాయకులు వంటి వర్గాల నుండి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ముందుకు వస్తున్నారు.

- రిజర్వేషన్లు - "చక్రం"తిప్పేనా..?
- గ్రామ అభివృద్ధికి నడుం కడుతున్న అభ్యర్థులు
- గ్రామ సమస్యలు తెలుసుకోవడంలో అభ్యర్థులు వెతుకులాట

2లో

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు
## పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు
- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు
- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ (మిగతా 2లో)




## భర్తను హతమార్చిన భార్య
- కుటుంబ కలహాలే కారణం

సూర్య మల్లాపూర్

భర్తను భార్య హత్య చేసిన ఘటన మండల కేంద్రంలో కలకలం రేపింది. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లికొండ మల్లయ్యను తన భార్య రాజు కత్తితో గొంతు కోయడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ కె రాజు పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రానికి చెందిన పల్లికొండ మల్ల య్య తన భార్య రాజుకి వ్యవసాయ సాగు పనుల కారణంగా తరచు గొడవలు జరిగేవి అని ఈ క్రమంలో బుధ వారం ఉదయం కూడా గొడవ జరగడంతో హత్యకు దారితీసినట్లు తెలుస్తోంది. కొత్తదామరాజ్ పల్లి జిపివో మారంపెల్లి దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

- గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లతో పాల్గొని పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో (మిగతా 2లో)



### కరీంనగర్ నగర సమస్యలపై

# మున్సిపల్ కార్యాలయ ముట్టడికి బీఆర్ఎస్ సిద్ధం

### - బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరీశంకర్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర ప్రజలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్వరలోనే మున్సిపల్ కార్యాలయాన్ని నగర ప్రజలతో కలిసి ముట్టడించనున్నట్లు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరీశంకర్ తెలిపారు. మంకమ్మతోట 37వ డివిజన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థ పూర్తిగా స్థంభించి నగరం చీకటిమయమైందని విమర్శించారు.వీధి కుక్కలు, కోతులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రోడ్ల దుస్థితి, తాగునీటి సరఫరా వంటి మౌలిక సమస్యలపై ఎన్నోసారి వినతిపత్రాలు ఇచ్చినా స్పందనలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప కొత్తగా ఒక్క పని కూడా ప్రభుత్వం చేపట్టలేదని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి ఊపందుకుందని ఆయన విమర్శించారు.నగరంలో ఐదారులక్షల జనాభా ఉండి కూడా అధికారులు రివ్యూ చేయకపోవడం దురదృష్టకరమని, సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరఫున ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. త్వరలో జరిగే ముట్టడికి నగర ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర బి




ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు.. బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్ , బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ , బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్ ,బిఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ , 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ , 14వ డివిజన్ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి , 29వ డివిజన్ అధ్యక్షులు జెల్లోజీ శ్రీనివాస్ , గూడెల్లి రాజ్ కుమార్ , నారదాసు వసంతరావు ,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్ , ఒడ్నాల రాజు , సత్తినేని శ్రీనివాస్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుమల్ల ఉమాశంకర్ ,మేచినేని పవన్ రావు , మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంచాయతీ "పోరు"షురూ..!

**సూర్య ముస్తాబాద్**

గ్రామంలో తాగునీరు రోడ్లు వ్యర్థాల నిర్వహణ ఉపాధి హామీ పనులు ఇండ్ల నిర్మాణాలు వంటి స్థానిక సమస్యల పరిష్కారాన్ని ప్రధాన ఏజెండాగా చూపిస్తూ తమను సేవామనస్కులుగా ప్రతిష్టించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కక్షాత్మక పార్టీ గుర్తులు లేకుండా జరిగినా, పార్టీల ప్రభావం, స్థానిక గుత్తుబందీలు, సామాజిక సమీకరణాలు సర్పంచ్ పోటీలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.హైకోర్టు గడువు డిసెంబర్ లోనే ఎన్నికలు పూర్తి చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వలన ప్రస్తుతానికి ఆశావాహులు గ్రామస్థాయిలో మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రజా ప్రయోజన వాగ్దానాలతో చురుకుగా రంగంలోకి దిగుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DIST. JUDGE AT SIDDIPET
I.A. NO. 156 OF 2025
IN
O.S. NO. 50 OF 2022
Between:-
Surakanthi Achi Reddy.
... Petitioner/Plaintiff.
AND
Cheeti Sangeetha & others.
... Respondents/Defendants.
Bussi Ram Reddy & others. ... Proposed Respondents/Defendants.
To
1. Bussi Ram Reddy son of Malla Reddy, Age. 72 Years, Occ. Agriculture, R/O H. No. 1-115, Veldanda Village, R.M. Narmeta, District Jangaon.
2. Ponugoti Suresh Kumar son of Ponugoti Linga Rao, Age. 51 Years, Occ. Business, R/O H. No. P-14, Veda Vihar, AWHO Colony, Subhashnagar, Secunderabad, Hyderabad -500015.
3. Perumandla Chandramouli son of Narsaiah, Age. 65 Years, Occ. Rtd. Court Employee, R/0 H. No. 10-5-92, Vidyanagar, Karimnagar.
Take notice that the plaintiff has filed the above Suit for Specific Performance of Agreement of Sale. You are Proposed Respondents/ Defendants 5 to 7 in the above case as the petitioner/ Plaintiff filed impleading petition in this case for impleading you and the case is posted to 18-12-2025 for your appearance. Hence you are here by directed to appear before the Honourable I ADDL. DIST. JUDGE Court, Siddipet on 18-12-2025 by 10-30 A.M. either in person or through Advocate. Failing which the matter will be decided as per law.
( BY ORDER OF THE COURT )
K.SHIVA CHARAN M.A.LL.M.,
ADVOCATE & NOTARY
H.No.5-2-57, Near Lalkaman, Paripally Street SIDDIPET, Cell : 98493 41518

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**(మొదటి పేజి తరువాయి)**

ద్వారా సమీక్షించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్ , యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు.నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు .నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం పాల్గొన్నారు.



## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామికి కల్యాణం

**సూర్య కరీంనగర్**



సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా బుధవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిదిలో సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణ వేడుకలను నిర్వమించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, ముక్క ప్రభాకర్, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, అంజనేయులు. మాజీ కార్పోరేటర్ వంగళ శ్రీదేవితోపాటు భక్తులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం

**సూర్య కరీంనగర్**

కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామివారి మహా పడి పూజను విద్యుత్ కాంతుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజ భక్తికి ప్రతీకగా, శుభఫలితాలను ఇచ్చేదిగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే అల్ఫోర్స్ విధానం ఇతర విద్యాసంస్థలకు ఆదర్శమని



పేర్కొన్నారు.గురుస్వామి శ్రీశ్రీశ్రీ చక్రవర్తి పురుషోత్తమాచార్యుల మార్గదర్శకత్వంలో జరిగిన ఈ మహోత్సవంలో భజనలు, నామస్మరణ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత



శోభాయమానంగా మార్చాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

### రానున్న ఎన్నికల్లో

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ:**
వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి



వాతావరణం ఉందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారన్నారు. దానికి నిదర్శనం మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అని స్పష్టం చేశారు. దేశంలో బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని, ఎంపిక కాబడిన ఏకఅభిప్రాయం వచ్చిన చోట నామినేషన్ వేయాలని, అందరికీ గౌరవం దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రుణ మాఫీ వంటి పథకాలు ప్రతి గడపకూ చేరవేయాలని, ప్రజల మద్దతు పొంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యం అని హితవు పలికారు. గత ఎన్నికల్లో ఇతర ప్రాంతాల్లో నుండి వచ్చి పోటీ చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని, ఎల్లపుడు ప్రజల మధ్య ఉండడం వల్లే పట్టం కట్టబెట్టారని వెల్లడించారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**
గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోడల్ అధికారులు తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నోడల్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశమై, వారి విధుల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలకు నోడల్



అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల నిర్వహణ, శిక్షణ, రవాణా, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్, ఎన్నికల పరిశీలకులు విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు. వివిధ అంశాలకు సంబంధించి నియామకం చేసిన నోడల్ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలకు సంబంధించి అన్ని విధాలుగా సర్వ సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల నిబంధనలు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సరిపోను సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. పర్యవేక్షణ బృందాల రవాణాకు కావాల్సిన వాహనాలు సిద్ధపర్చుకోవాలన్నారు. వివిధ రకాలుగా జిల్లా యంత్రాంగానికి వచ్చే ఎన్నికల ఫిర్యాదులను వేగంగా, క్వాలిటీ పరిష్కారం చూపేలా సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ శర్ఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగం పేరిట మోసం

**- నిందితుడికి 3 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధింపు**
**- ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య, ఇల్లంతకుంట**
విదేశీ ఉద్యోగం ఏర్పాటు చేస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకుని మోసపూరిత చర్యలకు పాల్పడిన నిందితుడు ఎర్రవెల్లి భూమయ్యకు సిరిసిల్ల రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 1,500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఇల్లంతకుంట ఎస్.ఐ. సిరిసిల్ల అశోక్ తెలిపారు. మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన బట్టు ఎల్లయ్యను అదే మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన నిందితుడు ఎర్రవెల్లి భూమయ్య విదేశీ ఉపాధి కోసం ఇరాక్ పంపిస్తానని నమ్మబలికి రూ. 71,000 తీసుకున్నాడు. తర్వాత ఇరాక్ వీసా ఇవ్వకుండా దుబాయ్ టూరిస్ట్ వీసా ఇప్పించి ఎల్లయ్య ను దుబాయ్ కి పంపించాడు. అక్కడికి వెళ్లిన తర్వాత రెండు నెలలకే దుబాయ్ ప్రభుత్వం ఎల్లయ్యను ఇండియాకి వాపస్ పంపించింది. మోసపోయామని గ్రహించిన బాధితుడు ఎల్లయ్య నిందితుడునీ డబ్బులు అడగగా, డబ్బులు ఇస్తానని ఒప్పుకొని ప్రామిసరీ నోటు రాసి ఇచ్చాడు. కానీ ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోవడంతో ఎల్లయ్య, అతని భార్య లక్ష్మి ఇద్దరు కలిసి ఇల్లంతకుంట పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఇల్లంతకుంట పోలీసులు భూమయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషిటు దాఖలు చేశారు. కోర్టు కానిస్టేబుల్ తిరుపతి కోర్టులో సాక్ష్యం ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ కేసును వాదించారు ఈ మేరకు నేరం రుజువు కావడంతో నిందితుడికి న్యాయమూర్తి శిక్ష విధించారు.

# మృతుడికి బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి నివాళి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని బాలానగర్‌లో మరణించిన ఓరుగంటి కొండా రెడ్డి భౌతిక కాయానికి బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించారు. మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మేకల రాయపురెడ్డి, తుమ్మ ఇన్నారెడ్డి, తుమ్మ మారెడ్డి, తిరుమలరెడ్డి సునీల్ రెడ్డి, వట్టి ప్రకాష్ రెడ్డి, తిరుమలరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**సూర్య గంభీరావుపేట**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం మహోన్నతమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ ఎగదండి స్వామి దోసల ఉపేందర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మండల అధ్యక్షులు లక్కం బాబు రెడ్డి మల్ల రాజనర్స్ టేకుమల్ల ప్రవీణ్ శని గారపు నరేష్ దోసల రామచంద్రం లక్కం నాంపల్లి తోడేటి చంద్రయ్య దోసల శంకర్ టేకుమల్ల రమేష్ కొత్త రామచంద్రం బరిగెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న భక్తులపై హోంగార్డులు మర్యాదగా ప్రవర్తించాలి

**- ఈవో ఎల్ రమాదేవి**

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ఆలయ ఈవో ఎల్ రమాదేవి పలు సూచనలు చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డ్యూటీ పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, భక్తులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు.

# ఇంటింటికి కరపత్రాలు, సంతకాల సేకరణ

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఏంపి బండి సంజయ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, హామీల అమలు లో విఫలమయ్యారని ఇంటింటికి కరపత్రాలను ప్రజలకు ఇచ్చి సంతకాలు సేకరణ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శి తోట్ల మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షుడు నర్సింలు నాయకులు నాగరాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రమేష్ శంకర్ నవీన్ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ రాజు ఎల్లం రవీందర్ నాయక్ ఆంజనేయులు రాజేష్ చారి సంతోష్ చారి స్వామి రాజు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో గాలిపల్లి స్కూల్ బాలికల జట్టు

**సూర్య ఇల్లంతకుంట**



చందుర్తి మండలంలోని చెక్కపల్లిలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి ఆధ్వర్యంలో సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో బాలికల విభాగంలో మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచారు. విజయం సాధించిన బాలికల జట్టు ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటి చైర్పసన్ బట్టు పద్మ శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సాన బాబు, ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్ ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

# అంబేడ్కర్ అశయాలను కొనసాగించాలి...

**సూర్య వీర్నపల్లి**
వీర్నపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తుచేశారు. అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అంబేడ్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. రాజ్యాంగం ఇంతటి గొప్ప అవకాశాలను కల్పిస్తే, వీర్నపల్లిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అంబేడ్కర్ సంఘం యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 27 నవంబర్ 2025



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## - అదనపు కలెక్టర్ బి ఎస్ లత



**సూర్య జగిత్యాల రూరల్**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అలసత్వం వహించకూడదని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, తక్కళ్ళపల్లి గ్రామాలు, చిన్నపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ చాలా పగడ్బందీగా, పక్కాగా జరగాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా, గోనె సంచుల విషయంలో ఎక్కడ పొరపాటు దొర్లినా వెంటనే సమస్యను లోతుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనాల్సిందేనని స్పష్టం చేశారు. ధాన్యం తూకమైన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలని, ఆ తర్వాత ధాన్యం తరలింపు విషయంలో రైతుకు ఎలాంటి సంబంధం ఉండదని, మిల్లుకు తరలించే బాధ్యత పౌర సరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారానే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

## - మున్సిపల్ కమీషనర్ స్పందన



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే బడుగు బలహీన వర్గాలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమీషనర్ స్పందన ఆకాంక్షించారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్, డిక్కీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ఆదేశిక సూత్రాల్లో భాగంగా రాజ్యాం బలహీన వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల విద్య ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించాలి. సామాజిక అన్యాయం దోపిడీ నుండి వారిని రక్షించాలి అని స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. భారత రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కులు, రిజర్వేషన్స్ పక్షపాతం లేకుండా అమలు జరగాలని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు నకుమల్ల నారాయణ డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కుల ద్వారానే రాజకీయ పదవులు, ఉద్యోగాలు మహిళలు, బడుగు బలహీన వర్గాలు పొందుతున్నారని దుమల రాజకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాయితి శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, చిత్తారి ప్రభాకర్ మాలమహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు,తోట జగన్ మాలమహానాడు అఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు, కూర్మాచలం ఉమామహేష్ న్యాయవాది, కంచి సురేష్ న్యాయవాది,దుమాల గంగాధర్ దళిత సంఘాల జిల్లా నాయకులు,జక్కుల చంద్రయ్య, సంకె మహేష్, కాయితి కిషన్, రాగం రమేష్ నేటి కేసరి జిల్లా స్టాఫర్, దేవేందర్ నాయక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్,రేగుంట గంగాధర్, సల్లూరి శోభన్ గౌడ్, దాసండ్ల కమలాకర్, కారాజుల అంజి, కాయిత శివ, నకుమల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్లు

## - ఎలక్షన్ కోడ్‌కి కట్టుబడి వుండాలి: ఎంపిడిఓ శ్రీకాంత్

**సూర్య మల్లాపూర్**



రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. నేటి నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీకాంత్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు. లేని యెడల చర్యలు తప్పవన్నారు. మండలంలోని 23 గ్రామపంచాయతిలకు గాను 7క్లస్టర్లు గా నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. ఎలక్షన్ లో పోటిచేసే వ్యక్తి గ్రామానికి సంబంధిత క్లస్టర్‌లో నామినేషన్ వేయాలని సంబంధిత అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. పోటిచేసే అభ్యర్థి ఫోటో, క్యాస్ట్ సర్టిఫికేట్, నో డ్యూస్, కొత్త బ్యాంక్ అకౌంట్, అఫ్డవిట్ లో ఇద్దరు సాక్షుల సంతకం తప్పనిసరిగా వుండలన్నారు. నేటి నుండి 29వ తేదీ శనివారం వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుందని, 30వ తేదీ ఆదివారం నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 1 సోమవారం రోజు అభ్యర్థనలకు చివరి తేదీ, 2వ తేది మంగళవారం అభ్యర్థనల పరిష్కరణకు చివరి తేదీ, 3వ తేదీన బుధవారం రోజు అభ్యర్థిత్వం ఉపసంహరణతో పాటు పోటీలో ఉండే అభ్యర్థుల ఫైనల్ జాబితాను గుర్తులను విడుదల చేస్తారు.11 వ తేదీన గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. 2 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి గెలుపు గుర్రాలను అధికారులు ప్రకటిస్తారని తెలిపారు.

# అధికారుల లోపంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది

## - ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై మాజీ మంత్రి జీవన్ ఆగ్రహం

**సూర్య,రాయికల్**

అధికారుల లోపంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో గత 6 రోజుల నుండి వడ్లు తూకం చేయడం లేదని, రైతులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించిన ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ ధాన్యం ఆరిపోయి తుకానికి సరిపడా తేమ శాతం వచ్చి 6 రోజులు గడుస్తున్న వడ్లు తూకం చేయకుంటే రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.అధికారుల లోపంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది అని అన్నారు.జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం లో గల ఆ ఒక్క మిల్లు తోనే సమస్య ఎందుకు,వేరే మిల్లు దొరకడం లేదా అని అధికారులను ప్రశ్నించారు.తూకం ఆగిపోవడంతో కూలీలు వెళ్ళిపోయేల ఉన్నారని,అవసరం అయితే వేరే మిల్లుకు అలర్ట్ చేసి అయిన తూకం కొనసాగింపు చేయాలని అధికారులకు సూచించారు. వీరి వెంట ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఘాతంతో బాలిక మృతి

**సూర్య కొడిమ్యాల**



విద్యుత్ ఘాతం తో బాలిక మృతి చెందిన ఘటన కొడిమ్యాల మండలకేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన తిప్పరవేణి నాగరాజు -మమత దంపతుల కుమార్తె మధుశ్రీ (11)కొడిమ్యాల లో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని మెట్ల మార్గన పిల్లలతో ఆడుకుంటుండగా ఈ క్రమంలో ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ప్రమాదవశత్తు తగలడంతో మధుశ్రీ అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు

# భారత రాజ్యాంగంతోనే ప్రజలకు సర్వ హక్కులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలో జిల్లాలో బీసీ ఎస్సి ఎస్టీ (జాక్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం జగిత్యాల తహశీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే సర్వ హక్కులు పొందామని రాజ్యాంగం ద్వారానే బీసీ ఎస్సీ ఎస్టీ సమాజమంత రాబోయే రోజుల్లో మన పిల్లలు మన సమాజములో ఆత్మగౌరవంతో బతకాలంటే రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సూచించారు. ఈ పోరాటమే రాబోయే రోజుల్లో మన భవిష్యత్తును కాపాడుతుందని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అష్రఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పదాల శ్రీను, పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, రాపర్తి రవి, చిట్టాల నారాయణ, ఉపేందర్, శివ, శెట్టి రాజేశ్వర్, పెండం గంగాధర్, గంగిపల్లి శేఖర్, చిగుర్ల మల్లయ్య,గాజుల నాగరాజు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన రామాజీపేట విద్యార్థిని

**సూర్య,రాయికల్**



మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనుగంటి సాహిత్య "రాష్ట్రస్థాయి అమెచ్యూర్ కబడ్డీ" పోటీలకు ఎంపికైంది.డిసెంబర్ నెల రెండు నుండి నాలుగు వరకు నల్గొండ జిల్లా లో జరిగే జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తెలిపారు. విద్యార్థినిని ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,గ్రామ యువజన క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# వాహన తనిఖీలు చేసిన పోలీసులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



స్థానిక సంస్థల ఎన్నికల ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం నుండి ఇబ్రహీంపట్నం పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ప్రారంభించనైనది. ఎలాంటి ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో డబ్బులతో గానీ మద్యంతో గానీ రవాణా చేసినట్లయితే అట్టి డబ్బులు లేదా మద్యాన్ని సీజ్ చేయబడుతుంది అని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ సూచించారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగూరుకు చెందిన వెయ్యినూరి చంద్రయ్య (37) బుధవారం తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత ఆరు సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య వెయ్యినూరి నర్మద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 27 నవంబర్ 2025 5

### అయ్యప్ప స్వామి ఆశీస్సులతో

# నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**
**- అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టన**

**సూర్య-సుల్తానాబాద్**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో శాస్త్రి నగర్‌లో సాయిరి మహేందర్-పద్మ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరి హరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆలయంను ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ భక్తులు ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని కోరారు. అయ్యప్ప స్వామి



ఆలయం నిర్మాణానికి పాటుపడిన సాయిరీ మహేందర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణా రావు దంపతులను ఘనంగా సత్కరించారు. అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా బుధవారం యంత్ర ప్రతిష్ఠ, మూర్తి స్థాపన, ధ్వజ శిఖరప్రాణ ప్రతిష్ట, మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు, గురుస్వామి మిట్టపల్లి మురళీధర్, యంత్ర ప్రతిష్టాపకులు, ఆధర్వణ వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ, ఆలయ పురోహితులు గూడ రమేష్ శర్మ,శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మారవేణి లచ్చయ్య,ఆలయ చీఫ్ అడ్వైజర్ కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), ముస్త్యాల రవీందర్, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, వేగిలం శంకర్, మల్లికార్జున దేవస్థాన కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, సామల హరికృష్ణ, కుమార్ కిషోర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల భీమాపెంపుపై అవగాహన సదస్సు


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కార్మికుల భీమా పెంపుపై అవగాహన సదస్సును బుధవారం పెద్దపల్లికార్మిక శాఖాధికారిని హేమలత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రమాద క్లెయిములు చేసుకోవడం, నూతన కార్డులను పొందేవిధానం, కార్డు రెన్యువల్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రమాదభీమాను రూ.6లక్షల 30వేల నుండి రూ.10లక్షల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. సహజమరణానికి రూ.లక్షా 30వేల నుండి రూ.2లక్షల వరకు, అంగవైకల్య సహాయం రూ.5 లక్షల వరకు పెంచినట్లు ఆమె వివరించారు. పెళ్లికానుక రూ.30వేలు, ప్రసూతి సహాయం రూ.30వేలు, ఆసుపత్రిలో చికిత్సనిమిత్తం రోజుకు రూ.3వందల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.10రోజుల పాటు అవగాహన సదస్సులు జరుగుతాయని ఆమె తెలిపారు.అనంతరం బిఓసి డబ్ల్యూ సామాజిక భద్రత పథకాల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సదస్సులో పెద్దపల్లి సహాయశాఖ కార్మిక అధికారీ హేమలత, ఇన్సూరెన్స్ పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ ఆవుల రమేష్,నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి ఎన్నికల్లో బహుజనులకు అన్యాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




గ్రామపంచాయతి ఎన్నికలకు సంభందించి రిజర్వేషన్ల కేటాయింపులో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని బిసి జాతీయ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఆకులస్వామీ వివేక్ పటేల్ మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సామాజిక బిసి ఉద్యమకారుడు కోమటిపల్లి రాజేందర్ ఆద్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆకుల స్వామీవివేక్ పటేల్ మాట్లాడుతూ, 42శాతం నుండి 22శాతానికి తగ్గించడమే కాకుండా, 17శాతం కూడా అమలు చేయడంలేదని ఆరోపించారు.12,728 స్థానాలకుగానూ బిసిలకు కేవలం 2,178 స్థానాలు మాత్రమే కేటాయించి దాదాపు 2,500 స్థానాలను బిసిలకు దక్కకుండా చేశారని ఆగ్రహ వ్యక్తంచేశారు. ఎస్సి, ఎస్టి రిజర్వేషన్ల కంటే కూడా బిసిలకు తక్కువ కేటాయింపు జరపడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల చూపెడుతున్న కపటప్రేమ బహిర్గతం అయ్యిందన్న ఆయన, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కొంకటి శ్రీనివాస్, బిసి సంఘర్షణ సమితి నాయకులు బూర్ల ధనుంజయనేత, జిల్లా కోఆర్డినేటర్ నాగులమల్యాల చారి, సామాజిక బిసి ఉద్యమకారుడు భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉపాధ్యాయులు జ్యోతి విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థులకు భారత రాజ్యాంగంపై క్విజ్ పోటీ నిర్వహించారు.విద్యార్థులలో భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల పట్ల విద్యార్థులకు అవగాహన ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.శారద,సహెూపాధ్యాయురాలు జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**- సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు కై సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏపిఎ జీఎం కొలిపాక నాగేశ్వర రావుకు వినతి పత్రం అందచే శారు. దేశ కార్మికులను కట్టు బానిసలుగా మార్చుకునే విధంగా ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ వ్యవస్థలకు పూర్తి అనుమతులు ఇచ్చే విధంగా ఉన్న 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాం డ్ చేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న,ఉపాధ్యక్షులు బి.అశోక్, ఏఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు రత్న కుమార్, టిఎస్టీయూసీ రాష్ట్ర నాయకులు కొండి శ్రీనివాస్, ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కే విశ్వనాథ్‌లు మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గానికి మేలు చేయలేని 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డట్టుగా ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహార శైలి ఉందని ఎద్దేవా చేశారు. బడా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే ఈ లేబర్ కోడ్‌లు ఉన్నాయని, మతోన్మాద బిజెపి ప్రభుత్వం, దేశ కార్మిక వర్గంపై కనీసం సవతి తల్లి ప్రేమను కూడా చూడటం లేదని,అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్నటువంటి హక్కులను కాలరాస్తున్నారని, ఒకవైపు 8 గంటల పనిదినం కావాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే మరో వైపు 12 గంటల వరకు కార్మికులతో పని చేయించుకునే విధంగా యాజమాన్యానికి పూర్తి హక్కులు కల్పిస్తున్నట్టుగా 4 లేబర్ కోడ్ లను తీసుకుని రావడం అంటే కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉందని, ఇకనైనా కార్మిక ప్రయోజనాల కోసం పాలకులు ఆలోచించాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,లేని పక్షంలో కార్మిక వర్గాన్ని సమీకరించి మిలిట్ అండ్ పోరాటం కోసం సిద్ధం అవుతామని కేంద్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు మహేందర్, డి.బుచ్చమ్మ, సదానందం పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై దళిత సంఘాల ఆగ్రహం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీక్రిష్ణ ప్రోటోకాల్ వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఎంపిని ఆహ్వానించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, దళితసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో మీడియా సమావేశాన్ని నిర్వహించి పెద్దపల్లి జిల్లా కలెక్టరుకు అల్టిమేటం ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూషణవేని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, రెండేళ్ళుగా ఎంపి ప్రోటోకాల్ విషయంలో అధికారులు వివక్ష చూపుతున్నారన్నారు. ఇప్పటికే ఒకమారు పార్లమెంటు మోషనులో ఫిర్యాదు చేయగా, కలెక్టరుకు నోటీసు వచ్చినా ఫలితం లేదన్నారు.ఎవరు బలవంత పెడితే ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానం ఇవ్వడంలేదో కలెక్టర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ, మీ కాంగ్రెస్ పార్టీ ఎంపిని మీరే అవమానించుకుంటే ఎలా అని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని నిలదీశారు. ఇదేవిధంగా కొనసాగితే ఆందోళన బాట పట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బొంకూరి కైలాసం, బాలసాని సతీశ్, కుక్క చంద్రమౌళి, అల్లం సతీశ్, పాఠకుల మహేష్, ఆరేపల్లి రాహుల్, పత్తి లక్ష్మారెడ్డి,పర్స విజయ్, సాతురి రవి, పల్లె ప్రశాంత్, గడ్డం సతీశ్, పలకల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవట్రస్టు ఆద్వర్యంలో 28న మెగా ఉద్యోగమేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




యాదవ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నవంబర్ 28న మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ తెలిపారు. బుదవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్టు 9వ వార్షికోత్సవం సందర్భంగా జాబ్ మేళా చేపడుతున్నట్లు, వెయ్యిమంది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రణాళికలు చేసినట్లు వివరించారు. నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సాగర్ యాదవ్ పిలుపునిచ్చారు.పెద్దపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద ఉదయం 10గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు జరుగునని తెలిపారు. అనంతరం జాబ్ మేళా పోస్టరును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మనవేని కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు చిట్టబోయిన వినీత్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చెలుకలు వెంకటేష్ యాదవ్, చారిటబుల్ ట్రస్టు సభ్యులు కొమ్మ సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కులాన్ని కించపరిచిన జీడి సారయ్యను అరెస్ట్ చేయాలి

**- బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయసారథి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



బ్రాహ్మణ కులాన్ని కించపరిచేలా పాట పాడిన జీడి సారయ్యను అరెస్ట్ చేసి, తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయసారథి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల ఒక సమావేశంలో బ్రాహ్మణులను వెక్కిరిస్తూ పాడిన పాటను ఆయన తీవ్రంగా ఖండించారు. నీతి, నిజాయితీతో, ధర్మబద్ధ జీవితాన్ని గడుపుతూ నిష్ట, నియమాలతో, సత్ప్రవర్తనతో బతుకుతూ, సంస్కృతి పరిరక్షణలో ముందుండే బ్రాహ్మణుల సమాజాన్ని అవమానించే ఉద్దేశంతో జీడి సారయ్య పాడిన పాటను బ్రాహ్మణ సమాజం మనోభావాలపై దాడిగా పరిగణిస్తూ, దీనిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బ్రాహ్మణులపై దాడి అంటే సనాతన సంస్కృతికి, హైందవ విలువలపై దాడిగా భావిస్తూ, రాజ్యాంగ బద్ధంగా ఒక కులాన్ని తక్కువ చేసి మాట్లాడే హక్కు ఎవరికీ లేదని, బ్రాహ్మణ కులాన్ని కించపరచడం, మానసిక దాడులు చేయడం, వెక్కిరించడం కూడదని, బ్రాహ్మణ కులాన్ని కించపరిచేలా పాటలు పాడిన జీడి సారయ్యను అరెస్ట్ చేసి అతనిపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# దేశానికి రాజ్యాంగం గుండెకాయ లాంటిది

## - హుజురాబాద్‌లో న్యాయవాదుల ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**

దేశంలోని పౌరులందరికి రాజ్యాంగం రక్షణ కల్పిస్తుందని, రాజ్యాంగం దేశానికి గుండెకాయ లాంటిదని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిపారు. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ప్రతిధ్వనించే నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వ హక్కు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, భద్రతల కోసం అపారమైన రక్షణను అందించింది అన్నారు. మనమంతా రాజ్యాంగం పట్ల నిబద్ధతతో ఉండాలని, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను గౌరవించాలని, మన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. న్యాయవాదులు సమాజంలో న్యాయం, అవగాహన, రాజ్యాంగ




పరిరక్షణ కోసం కీలక భూమిక పోషిస్తారని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో రాజ్యాంగ విలువలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ ర్యాలీ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, రెండవ తరగతి మెజిస్ట్రేట్ టి. ఈశ్వరయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, న్యాయవాలు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

**- అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో...**

జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం అఖిల భారత అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు, బిసి జేఏసి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, మాజీ ఉప సర్పంచ్ పంజాల రామ్ శంకర్ గౌడ్, బిసి జేఏసి అధ్యక్షుడు సందేల వెంకన్న, చిలకమారి శ్రీనివాస్, సాగర్, మల్లేశం, చంద్రశేఖర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

**- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...**

జాతీయ రాజ్యాంగ దినోత్సవం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**- బాలికల పాఠశాలలో...**

హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో మాక్ పార్లమెంటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తిరుమల, ఆసియా, పి. ఈశ్వర్ రెడ్డి, రోజా రాణి, అర్చన, అవస్తి, బి. శ్రీలత, ఎల్. శ్రీనివాస్, శోభారాణి, సదానందం, అనూష, శారద తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జయంతి వేడుకలు

## - పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాదిమంది భక్తుల ప్రత్యేక పూజలు



**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జయంతి వేడుకలను,హోమం కార్యక్రమాలను వేలాది మంది భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.సుధీర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వేలాది మంది భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు. ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట, హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి,లంబాడిపల్లె మాజీ సర్పంచ్ నాగేల్లి వకుల లక్ష్మారెడ్డి,భక్తులు మోహన్ రెడ్డి, తెరాల సత్యనారాయణ,గూడెం లక్ష్మి,తెరాల అమర్,బొల్లబత్తిని సంతోష్,కాశవేని రాజుయాదవ్, సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**




భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు వుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఏవో సుధాకర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాకు నూతనంగా కేటాయించిన జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. కలెక్టర్ అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ వావిలాలపల్లిలో ప్రత్యక్షమైన నక్క

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణం వావిలాల పల్లిలోని శక్తి సోలార్ ఏక వేణి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయంలో బుధవారం రోజున నక్క ప్రత్యక్షమైంది. కంపెనీ కరీంనగర్ నిర్వాహకులు కటకం సునీల్ రావు ఉదయం కార్యాలయ భవనానికి వెళ్లిన సందర్భంలో అక్కడే ఉన్న పూల కుండీల వద్ద నక్క కనిపించింది. దీంతో వెంటనే సునీల్ రావు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. నక్కను చూడడానికి చుట్టుపక్కల ప్రజలు భారీ ఎత్తున తరలి రావడంతో ఆ నక్క అక్కడినుండి తప్పించుకో పోవడానికి పరుగులు పెట్టింది. అటవీ అధికారులు ఆ నక్క కోసం వెతుకులాట ప్రారంభించారు.

## రాష్ట్ర స్థాయి బ్రాస్ అండ్ బ్యాం డ్ పోటీల్లో సైనిక్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, చొప్పదండి**



గవర్నమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ లెవెల్ స్కూల్ బ్రాస్ & పైప్ బ్యాండ్ కాంపిటీషన్స్ 2025-26 హైదరాబాద్‌లో జరిగిన పోటీలలో సాంఘి క సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్ క్యాడేట్స్ ద్వితీయ బహుమతి గెలుచుకొని ట్రోఫీతో పాటు వ్యక్తిగత సర్టిఫికెట్స్ అందుకొన్నారు.బ్యాండ్ ట్రూప్‌ను, సుమన్, విక్రమ్ పీఈటీలను, జేసీఓ ధర్మరాజు,ఆర్మీ ఏడిఐలను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజాదత్త, ప్రిన్సిపాల్ వి. లింగయ్య, ఎస్వీపీ శ్రీనివాస్, జెవీపీ ప్రమోద్ రాజులు, రమేశ్ సూపరింటెండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

## బీజేపీ రాజ్యాంగాన్ని అవమానించే చర్యలకు పాల్పడుతోంది

### - ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య, కరీంనగర్ టౌన్**



దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానించే చర్యలకు పాల్పడుతోందని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూరాజ్యాంగమే ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, హక్కులు కల్పించిందని గుర్తుచేశారు.అంబేద్కర్ విలువలను దేశం మరువకూడదని, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు బీజేపీ నేతల సంస్కృతి అని విమర్శించారు. అంబేద్కర్ ఆలోచనలకు వ్యతిరేకంగా వ్యవహరించే శక్తులను ప్రజలు ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అన్నేమల్ల సురేష్, అరుణ్ కుమార్, భూమయ్య, హరీశ్, గజ్జెల రవీందర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఈ నెల 27నుండి 29వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో హైదరాబాద్ జిల్లా లోని యస్ కె 8 స్పోర్ట్స్ అకాడమీలో జరగనున్న 69వ తెలం గాణ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 5వ తరగతికి చెందిన అనిత బిష్ణోయ్ అండర్-11 (బాలబా లికల) విభాగంలో,6వ తరగతికి చెందిన సునిత బిష్ణోయ్ అండర్-14 (బాల బాలికల) విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బాల బాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అనిత, సునితలు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు సరిగొమ్ముల రాజులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయోత్సవంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక నాయకులు పూలమాలలు సమర్పించి, బాబాసాహెబ్ సేవలను స్మరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి బాధ్యతపై, సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి రాజ్యాంగ సూత్రాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. వేడుకల్లో భాగంగా మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు యువతకు రాజ్యాంగంపై అవగాహన కల్పించే చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్, నాయకులు భద్రయ్య, సముద్రాల సంపత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిసిసి అధ్యక్షుడిని కలిసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎంపికైన చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంను కరీంనగర్‌లోని ఆయన స్వగృహంలో బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, దాన్ని మరింత జనంలోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ పంచాయతీలకు రూ.20 లక్షల నజరానా

## - ఏకగ్రీవాలపై దృష్టి సారించండి - కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి పిలుపు

**సూర్య తిమ్మాపూర్**

వచ్చే నెల రెండో విడుతలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయతీల అభివృద్ధికి రూ.20 లక్షలు ప్రోత్సాహంగా అందజేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలపైననే దృష్టి సారించాలని ఆయన కోరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తానని, ఆ నిధులతో ఆయా గ్రామాలకు అవసరమైన పనులు చేపట్టవచ్చన్నారు.మెజార్టీ సంఖ్యలో సర్పంచులుగా గెలిపించుకోవడం ద్వారా పంచాయతీలపై పట్టు సాధించాలన్నారు. పంచాయతీ



ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, సర్పంచులుగా మనవారిని గెలిపించుకోవడానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలంటేనే ప్రత్యర్థులతో పోటపడటమని, అలాంటప్పుడు గెలుపు అవకాశాలు ఉన్నవారిని మాత్రమే పోటీకి నిలపాలే తప్ప అందరూ పోటీపడకూడదన్నారు. ఎన్నికల సమీపంలో ఉన్నందున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో ఏమాత్రం జాప్యం జరగొద్దని, అందరి సమన్వయంతో అభ్యర్థుల జాబితా ఖరారు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, శంకపట్నం మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటకుంటే ప్రతిపక్షాల ముందు పలచనవుతామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపు మనందరి లక్ష్యం కావాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో వివాదాలకు తావివ్వొద్దన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్, నందగిరి రవీంద్రచారి, బండారి రమేశ్,ముక్కిస రత్నాకర్ రావు, కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బి.రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె అయిలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారి తిరుపతి, గట్టు తిరుపతి, చింతిరెడ్డి పద్మ, మొలంగూరి సదానందం, నేరెళ్ల సంతోష్, ఎగ్గని రమేశ్, రాయిని రమేశ్, గాజుల శ్రీనివాస్, మహేశ్, పవన్ కుమార్, జంపయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజలను నట్టేట ముంచేందుకు...

## - 3వందల కోట్లతో చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే మూనాళ్ళ ముచ్చటగా మారాయి

## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజున ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, వోడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు విలేకరుల సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కోట్లాది రూపాయలతో కరీంనగర్ నుండి మంథని ముత్తారం వరకు నిర్మాణం చేపట్టిన 8 చెక్ డ్యాంలలో నాణ్యత లేక కూలిపోతుంటే బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వాగులపై చెక్ డ్యాములు నాణ్యత లేకుండా కట్టారని మంథని నుండి కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములలో నాణ్యత లేదని డిజైన్ కరెక్టు లేదని మలహర్, మండలం నుండి శ్రీరాంపూర్, ముత్తారం, ఓదెల, సుల్తానాబాద్, కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములు డిజైన్ చేసి కాంట్రాక్టు పిలిచి నిర్మాణం చేపట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అవి కూలిపోవడంతో బావా బామ్మర్దులు ఇద్దరు అబద్ధాలు నెత్తినెత్తుకొని రోజు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎనిమిది చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే



గుంపుల, తనుగుల, జమ్మికుంట మధ్యలో ఉన్న డ్యాం 2020లోనే కూలిపోయాయని అప్పుడు భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నది హరీష్ రావు కాదని అన్నారు. రైతుల కోసం కట్టింది కాదని కేవలం ఇసుక దొంగలుగా మారేందుకు బిఆర్ఎస్ వారేనని ఏంమానాలు చేశారని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట(పోచంపల్లి)లో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ నాలుగు సంవత్సరాల క్రితమే కూలిపోయిందని పేర్కొన్నారు. రూపు నారాయణపేట, వీణవంక చెక్ డ్యాంలు సైతం కూలిపోయాయని పేర్కొన్నారు. మడక, మల్లారెడ్డిపల్లె లో ఉన్న చెక్ డాం కూలిపోయిందని సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి, నీరుకుల్ల, గొల్లపల్లి,ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి లోనివి సైతం కూలిపోయిందని పేర్కొన్నారు. సిరిసిల్లలో దళితులను కొట్టి జైలులో పెట్టించి ఇసుకను ఎత్తుకుపోయింది మీ కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం అద్భుతమని చెప్పుకుంటున్న మీరు టూరిజం ప్లాంట్ అంటూ చెప్పుకొచ్చారని అది ప్రస్తుతం కూలిపోయిందని పేర్కొన్నారు. చెక్ డాం పేల్చి వేశారని మీరు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని నిరూపించకుంటే హరీష్ రావు రాజకీయాల నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. హుసేనియా వాగులో నిర్మించిన చెక్ డ్యాములు సైతం మూడు కూలిపోయాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 2009 - 14 లో గంగారం దగ్గర 14 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డాం ఎన్ని వరదలు వచ్చినా అలాగే ఉందని అన్నారు. 9 ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కర్ర కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,కర్ర రాజశేఖర్,ఆకుల నర్సన్న, గోపగాని సరయ్య గౌడ్,మూల ప్రేమ్ సాగర్,ఆళ్ల సుమన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం ప్రతి పౌరుడికి హక్కులు, బాధ్యతలు, సమానత్వం విలువలను గుర్తు చేసే రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్, లీగల్ సెల్ అధ్యక్షులు కటకం శ్రవణ్, కిరణ్ సింగ్, అనిల్, సంపత్, ధీరజ్ రెడ్డి, భరత్, కనుకయ్య, రామాంజనేయులు, విశ్వప్రసాద్, జాడి బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హాస్టళ్ళలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి

### - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**



చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, వార్షిక పరీక్షలు ఉన్నదున హాస్టల్ వార్డెన్ హాస్టల్‌లో అందుబాటులో ఉండి స్టడీ అవర్స్ పెట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత రోజురోజుకు అధికమవడంతో అనేక మంది విద్యార్థులు చలిని తట్టుకోలేకపోతున్నారని, వేడి నీటి సౌకర్యం కల్పిస్తే బాగుంటుందన్నారు. సౌకర్యాలు తక్కువగా ఉన్న హాస్టల్లో అధికారులు సందర్శించి వాటిని బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, రామారపు నాని, శివారెడ్డి, భాను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య కరీంనగర్**




అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, కొత్తపల్లిలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన "రాజ్యాంగం మార్గ దర్శకం", "రాజ్యాంగ సూత్రాలు-అభివృద్ధి బాటలు" నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో కనుకయ్యకు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**



గన్నేరువరం మండలం నూతన ఎమ్మార్వోగా హుజురాబాద్ మండలం నుండి బదిలీపై వచ్చిన కోడెం కనుకయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బోడ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ పని చేసిన ఎమ్మార్వో నరేందర్ హుజురాబాద్ బదిలీపై వెళ్లారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రణయ్,ఆర్ఐ ప్రవీణ్,ఆర్ఐ రఘు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, రమేష్, జంగాపల్లి డీలర్ ఆంజనేయులు, డీలర్లు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు అంజన్ కుమార్‌ను కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ కరీంనగర్ డిసిసి భవన్లో అన్న చాంబర్లో కలిసి శాల్వాతో సత్కరించడం జరిగింది.

## 42% బీసీ రిజర్వేషన్లలో మోసం

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్తామన్న టీఆర్పీ

**సూర్య కరీంనగర్**



బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వ హిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్తామని కరీంనగర్ జిల్లా టీఆర్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ హెచ్చరించారు. అన్ని జెనరల్ స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులను టీఆర్పీ నుంచి పోటీలో నిలబెట్టే ప్రణాళిక ప్రకటించారు.రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూబీసీలను వరుసగా మోసం చేసిన కాంగ్రెస్, జీవోలను బలహీనంగా మార్చిన బీజేపీ, మౌనం వహించిన బీఆర్ఎస్ పార్టీలను బహిష్కరించాలని అన్నారు. 42% రిజర్వేషన్లు కేవలం మాటలుగానే మిగిలిపోయాయని, బీసీ సమాజం తమ శక్తిని ఈ ఎన్నికల్లో చూపాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే బీసీ యువత టీఆర్పీని ఆశ్రయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చాంద్ పాషా, విజయలక్ష్మి, ఆర్షత్, ఎగుర్ల రమేష్, మంతెన శ్రీకాంత్, వాజిత్, జాబిర్ అలీ, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల బ్రోచర్ విడుదల

**సూర్య కరీంనగర్ టౌన్**



డిసెంబర్ 7వ తేదీన మహాలింగేశ్వర గార్డెన్ వేములవాడలో జరుగబోయే రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల బ్రోచర్‌ను బుధవారం స్థానిక వాగ్దేవి డిగ్రీ, పిజి కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో కార్యక్రమ నిర్వాహకులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్ రాష్ట్ర కుంగ్ ఫు యూనిటీ ఆఫ్ తెలంగాణ బాధ్యులు అలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్ధరాత్రి గస్తీ ద్వారా రాత్రిపూట పోలీసింగ్‌ను బలోపేతం

## - సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్, నిన్న (మంగళవారం) రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 12:00 గంటల వరకు కరీంనగర్ పట్టణ డివిజన్ పరిధిలో స్వయంగా అర్ధరాత్రి గస్తీ నిర్వహించారు. పీపుల్స్ వెల్ఫేర్ పోలీసింగ్ చొరవ కింద రాత్రిపూట భద్రత, జవాబుదారీతనం మరియు పౌర భద్రతను మెరుగుపరచడంలో భాగంగా ఈ ఆకస్మిక తనిఖీ జరిగింది. సీపీ గౌష్ ఆలం, కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, మరియు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ-షీటర్ల నివాసాలను సందర్శించారు. వారి గత నేర చరిత్ర, ప్రస్తుత వృత్తి మరియు జీవనశైలి గురించి అడిగి తెలుసుకున్నారు. తిరిగి నేర కార్యకలాపాలకు పాల్పడటానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో కూడిన జీవితాన్ని గడపాలని సమాజంలో బాధ్యతాయుతమైన సభ్యులుగా మారాలని ఆయన వారికి సూచించారు.? కమీషనర్ తెలంగాణ చౌక్, కమాన్, కోతిరాంపూర్, గణేష్ నగర్ వంటి ప్రాంతాలలో ప్రధాన రోడ్లు, కీలక జంక్షన్లు,సున్నితమైన ప్రదేశా లను పరిశీలించారు. ?తనిఖీ సందర్భం గా, సీపీ గౌష్ ఆలం గస్తీ సిబ్బంది,విధుల్లో ఉన్న అధికారులతో వ్యక్తిగతంగా సంభాషించారు. పెట్రోల్ పాయింట్లు, ప్రతిస్పందన సమయాలు, రోడ్లపై మద్యం సేవించి వాహనాలు నడపడం, అనుమానిత వ్యక్తుల తనిఖీలు, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ పరికరంతో వేలిముద్రలు, సమస్య పరిష్కార ప్రక్రియలను ఆయన సమీక్షించారు.





కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో, కార్యాచరణ సంసిద్ధతను నిర్ధారించడానికి స్టేషన్ జనరల్ డైరీ, రాత్రి ఎంట్రీలు, డ్యూటీ రోస్టర్‌లు, హాజరు రికార్డులను పరిశీలించారు.?ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇటువంటి ఆకస్మిక తనిఖీలు రాత్రిపూట పోలీసింగ్‌ను మెరుగుపరచడానికి నిరంతర ప్రయత్నాలలో భాగమని పేర్కొన్నారు. "ఈ క్షేత్ర సందర్శనలు జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం, ప్రతిస్పందనను మెరుగుపరచడం మరియు రాత్రి వేళల్లో పౌరుల భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా చేపడుతున్నామన్నారు." అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్‌ను నిర్వహించాలని, అప్రమ త్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు, ప్రజల భద్రత మరియు పోలీసు పనితీరుపై విశ్వాసాన్ని కొనసాగించడానికి అప్రమత్తమైన పర్యవేక్షణ ,త్వరిత ప్రతిస్పందన అవసరమని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు (వన్ టౌన్ ), సృజన్ రెడ్డి ( రెండవ ఠాణా), కిరణ్ రిజర్వు ఇన్స్పెక్టర్ తో పాటు, నిగ్భట్ పెట్రోలింగ్ అధికారులు, బ్లూ కోల్ట్స్, క్విక్ రియాక్షన్ టీం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వవైభవం తీసుకురావాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చారిత్రాత్మక కట్టడంగా ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.కరీంనగర్ లోని ప్రభుత్వ పురాతన పాఠశాలలో గల జిల్లా సైన్స్ మ్యూజియం ఆధునీకరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు.రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్ మ్యూజియం కరీంనగర్లో ఉండడంతో ఈ మ్యూజియం అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి పెట్టారు. భవనం ఆధునీకరణతో పాటు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అందించే పరికరాలను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కట్టడమైన సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వరూపం రావాలని అన్నారు. మ్యూజియంలోని అన్ని గదులను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆవరణలో అందమైన మొక్కలతో ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియంకు కావలసిన పరికరాలను త్వరితగతిన తెప్పించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల



ప్రదర్శన కోసం వేరువేరుగా గదులను కేటాయించాలని అన్నారు. 15 రోజుల్లోగా మ్యూజియం ఆధునీకరణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల పేరుతో మోసం చేసిన కేటుగాళ్ల అరెస్ట్

## - రిమాండ్ కు తరలింపు - రూ.3 లక్షలు స్వాధీనం

## - పరారీలో మరో వ్యక్తి

**సూర్య కోనరావుపేట**

గుప్త నిధుల పేరుతో రూ .4లక్షలకు టోకరా వేసిన ముగ్గురు కేటుగాళ్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా మరొక కేటుగాడు పరారీలో ఉన్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గ వేణు అనే వ్యక్తి ఇంటికి సిరిసిల్ల పట్టణం పెద్దూర్ కి చెందిన మేకల నరేష్, కడవంచ ప్రసాద్, సదుల దేవేందర్, సదుల రాజేషంలు వచ్చి మీ ఇంట్లో బంగారు నిధులు ఉన్నాయని క్షుద్ర పూజలు చేసి బయటకు తీస్తామని మాయమాటలు మోసం చేశారు. బంగారు నిధిని బయటకు తీయాలంటే పెద్ద మొత్తంలో ఖర్చవుతుందని చెప్పి పలుమార్లు రూ.4 లక్షల వరకు వసూలు చేశారు. సినీ పక్కిలో క్షుద్ర పూజలు చేసినట్టు చేసి నిధిని తవ్వినట్టు తవ్వి అందులో ఓ విగ్రహం పెట్టి తమ వెంట తెచ్చుకున్న పాము సదుల దేవేందర్ ను కాటు వేసినట్లు నోటి నుండి రక్తం కక్కుతున్నట్టు నటించి వెంటనే హాస్పిటల్కి తీసుకెళ్లాలని ఇతనికి ఏమైనా జరిగితే కేసు అవుతుందని , మీ ఇంటికి అరిష్టం జరుగుతుందని నమ్మించి వారి వద్ద మరోసారి రూ.15 వేలు తీసుకొని పరారయ్యారు.వేణు నరేష్ తో మాట్లాడేందుకు ఎంతో ప్రయత్నించి న కలవకపోవడంతో పెద్దూరులోని నరేష్ ఇంటికి వెళ్లి తన డబ్బులు తనకు ఇవ్వాలని అడగగా నేను ఇవ్వనని ఏం చేసుకుంటావో అనడంతో మోసపోయానని గ్రహించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం ముగ్గురు కేటుగాళ్ల మేకల నరేష్, కడవంచ




ప్రసాద్, సదుల దేవేందర్ లను అరెస్టు చేసి వారి వద్ద రూ.3లక్షలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. మరో కేటుగాడు సదుల రాజేశం పరారీలో ఉన్నాడని తెలిపారు. స్వామీజీ వేషాలతో వచ్చి ఎవరైనా మీ ఇంట్లో నీది ఉందని, ఇతర బలహీనతలను ఆసరాగా చేసుకుని నమ్మించినట్లయితే వారిని ఎవరు నమ్మవద్దని, వారిపై పోలీసులకు సమాచారం అందించాలని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సమర్ధవంతంగా సేవలందించాలి

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



భారత రాజ్యాంగ స్పూర్తితో ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పోలీసు అధికారులు,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు.ఈకార్యక్రమంలో సి.ఐ లు రవి,మధుకర్ ఆర్.ఐ యాదగిరి,అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,ఎస్.ఐ లు కిరణ్, జ్యోతి,సాయి కిరణ్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఇదే రాజ్యాంగ ప్రధాన లక్ష్యం.

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్.

**సూర్య జగిత్యాల**




ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాం గానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని పోలీసులు రాజ్యాంగ స్పూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యా%శీ% గా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఆర్ ఎస్ ఐ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

## - బిసి హాస్టల్ తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్, ఎంపిడివో

## - వార్డెన్ కు మెమో జారి

**సూర్య మల్లాపూర్**

బీసి హాస్టల్ పై పర్యవేక్షణ కరువు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందేనా.? అనే శీర్షికణ ఈ నెల 24న సూర్య దినపత్రికలో ప్రచురించిన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష, మండల ఎంపిడివో శ్రీకాంత్ లు మండల కేంద్రంలోని బీసి బాలుర హాస్టల్ ని తనిఖీ చేసారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం ఆహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నిల్వ వుంచిన పప్పులో పురుగులు తయారవడం గమనించారు. ఆహార పదార్థాల షాంపిల్ లు సేకరించి హాస్టల్ వార్డెన్ కి మెమో జారిచేసినట్లు ఎంపిడివో శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



సూర్య ఎఫెక్ట్

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలి.

## - దొడ్డు రకం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు చేయాలి - అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

**సూర్య జగిత్యాల**



ధాన్యం కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అలసత్వం వహించ కూడదని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, తక్కళ్లపల్లి గ్రామాలు చిన్నపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ చాలా పగడ్బందీగా, పక్కాగా జరగాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా, గోనె సంచుల విషయంలో ఎక్కడ పొరపాటు దొర్లినా వెంటనే సమస్యను లోతుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నా మన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనాల్సిందేనని స్పష్టం చేశారు. ధాన్యం తూకమైన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలని, ఆ తర్వాత ధాన్యం తరలింపు విషయంలో రైతుకు ఎలాంటి సంబంధం ఉండదని, మిల్లుకు తరలించే బాధ్యత పౌర సరఫరాల, వ్యవసాయ శాఖ అధికారులదేనని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన

## - మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం పెద్దనక్కలపేట గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ విభాగం నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి ఆరుట్ల రజిత గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహంపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు, పాఠశాల పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం - 2012, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరుట్ల రజిత బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఉండదని, ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాలబాలికలు మత్తు పదార్థాలకు బానిస కారాదని, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ, సంర క్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే అత్యవసర ఫోన్ సేవ సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ 100 డయల్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ మంగ, శాంత, సరస్వతి, ఆశవర్కర్, వీఓఏ జమున, మహిళలు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణకు డాగ్ స్క్వాడ్ బృందాలు

## - అక్రమంగా అడవులను నరికితే కఠిన చర్యలు - రాయికల్ రేంజ్ అధికారి టి.భూమేష్

**సూర్య రాయికల్**



అడవుల సంరక్షణ కోసం డాగ్ స్క్వాడ్ బృందాలను వినియోగించడం జరుగుతున్నదని, అక్రమంగా అడవులను నరికితే కఠిన చర్యలు తప్పవని రాయికల్ రేంజ్ అటవీ శాఖ అధికారి టి.భూమేష్ తెలిపారు. రాయికల్ రేంజ్ పరిధిలోని బోర్నపల్లి సౌత్ బీటులో గల చింతలూరు సెక్షన్ పరిధిలో గల అడవి లో గత కొన్ని రోజుల నుండి అక్రమంగా కలపను నరుకుతూ తరలిస్తున్న వ్యక్తులను డాగ్ స్క్వాడ్ సహాయంతో పట్టుకొని కలపను స్వాధీనం చేసుకొన్నారు.కాగా రాయికల్ అటవీ క్షేత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాయికల్ రేంజ్ అటవీశాఖ అధికారి టి.భూమేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని రాయికల్ రేంజ్ పరిధిలోగల చింతలూరు సెక్షన్ పరిధిలో ఎంతో విలువైన దట్టమైన టేకు చెట్లు కలవని,గత కొన్ని నెలల నుండి తరచు ఇట్టి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరుకుతూ అక్రమంగా తరలించడంతో ఇట్టి విషయం జిల్లా అటవీ శాఖ అధికారికి తెలుపడంతో,వారి సహకారంతో జన్నారం అడవి కేటీఆర్ సర్కిల్ కు చెందిన డాగ్ స్క్వాడ్ బృందం సహాయంతో బుధవారం అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా,జాగీలం (డాగ్) బోర్నపల్లి గ్రామంలో జంగిలి గంగారాం,మోడీ ఆంజనేయులు అనే ఇరువురి వ్యక్తులను గుర్తించినదని,ఇట్టి వ్యక్తులను పట్టుకొని ప్రాథమిక విచారణ చేపట్టగా,వారిని నిందితులుగా గుర్తించడం జరిగిందని ఆయన



తెలిపారు.నిందితుల నుండి దాదాపు 92 వేల 279 రూపాయల విలువగల కలపను స్వాధీనం చేసుకోవడం జరిగినదని అలాగే 90వేల విలువ గల కలప లభ్యం కాలేదని ఇట్టి కలపను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.దాదాపు 1లక్ష 82 వేల విలువ గల కలపను ఇట్టి వ్యక్తులు అక్రమంగా నరికి,విక్రయించారని ఆయన తెలిపారు.అక్రమంగా కలప నరికివేసి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని,అక్రమంగా కలప నరికి వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.అడవుల సంరక్షణ కోసం దేశంలోనే ప్రథమ స్థానం సాధించిన జన్నారం డాగ్ స్క్వాడ్ బృందం చే తనిఖీలు చేపట్టి అడవుల సంరక్షణ చేపట్టడం జరిగినదని ఆయన తెలిపారు.అడవుల సంరక్షణ కోసం నిత్యం అటవీ సిబ్బంది పనిచేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ,సెక్షన్ ఆఫీసర్ మల్లన్న, విజయ్ కుమార్,బీట్ ఆఫీసర్ రత్నాకర్,డాగ్ స్క్వాడ్ బీట్ ఆఫీసర్ అనిల్ కుమార్,బేస్ క్యాంపు వాచర్ బాపూరావు పాల్గొన్నారు.

## వైభవంగా గాయత్రి పరివార్ కలశ రథయాత్ర

**సూర్య, గొల్లపల్లి:**



గొల్లపల్లి మండలం భీమ్ రాజ్ పల్లి, వెను గుమట్ల, బొంకూర్, లోత్తునూర్, అబ్బా పురం,చిల్వాకోడూరు,గోవిందుపల్లి గ్రామం లో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కలశ రథ యాత్ర శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్‌లో నవంబర్ 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో పాల్గొనాలనుకునేవారు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, గాయత్రి పరివార నిర్వాహకులు కొక్కుల శివరాజం, బిజెపి సీనియర్ నేత ఏలేటి లింగారెడ్డి గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అందజేత

**సూర్య, వీణవంక**



కిష్టంపేట కి చెందిన బండారి తిరుపతి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను వీణవంక పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకుని బుధవారం బాధితునికి ఎస్ఐ ఆవుల తిరుపతి అందించారు. బండారి తిరుపతి 30/04/2024 సెల్ ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ రఘుపతి సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని బండారి తిరుపతి కి ఎస్ఐ అప్పగించారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడును సన్మానించిన రేషన్ డీలర్లు

**సూర్య రాయికల్**



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకం అయిన గాజంగి నంద య్యను రాయికల్ మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు కొయ్యడ శ్రీనివాస్,పబ్బా శ్రీనివాస్,చౌదారపు రాజు,చౌదారపు శ్రీధర్,శ్రీ గద్దె మురళి,కె.రమణ,కే.సంజీవ్,జీ. హరికృష్ణ,హన్మంత రావు,జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ఏర్పాటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సహాయ కేంద్రం ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ప్రారంభించారు.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 9666234383ను సంప్రదిం చాలని 24/7 సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా నోడల్ అధికారులు గాజిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు.

## తెలంగాణ అమరవీడుకి ఘన నివాళులు

**సూర్య - మానకొండూర్ :**



మండలంలోని చెంజర్ల గ్రామంలో తెలంగాణ అమరవీడు సుధగోని రాజేష్ గౌడ్ విగ్రహానికి తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్గొండ తిరుపతి గౌడ్ ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ రావాలని, మా పాలన మాకొస్తే బాగు చేసుకుంటామనే ఆకాంక్షతో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. సుధగోని రాజేష్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ గోపగోని నవీన్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సింగం నరసయ్య గౌడ్, వీరస్వామి గౌడ్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- మొదటి విడుతలో 7 మండలాలు, 122 గ్రామ పంచాయతీలు- రెండవ విడుతలో 7 మండలాలు, 144 గ్రామ పంచాయతీలు**

**- మూడవ విడుతలో 6 మండలాలు,119 గ్రామ పంచాయతీలు - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**- మొదటి విడుతలో 7 మండలాలకు ఎన్నికలు**

మొదటి విడతలో జిల్లాలోని 7 మండలాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారం. ఫేజ్-1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**- రెండవ విడుతలో 7 మండలాలకు ఎన్నికలు**

రెండవ విడతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 మండలాలు జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాల, ఫేజ్-2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ ఉంటుందన్నారు.

**- మూడవ విడుతలో 6 మండలాలకు ఎన్నికలు**

మూడవ విడతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్-3 లో 119 గ్రామాల్లోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ జరుగుతుందన్నారు. 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు.

మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు**

**- ఎస్పీ అశోక్ కుమార్**

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## కార్మికులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- కే.పున్నంచందర్**

**సూర్య సిరిసిల్ల టౌన్ 03**



మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని గణేష్ నగర్ లో పవర్ లూమ్ కార్మికులకు మనో వికాస సదస్సును ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు మానసిక ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రస్తుతం వేగంగా మారుతున్న ప్రపంచంలో,పని బాధ్యతలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి పెరుగుతోందని, ఆరోగ్యం దెబ్బతింటే ఉత్పాదకత తగ్గిపోవడంతో పాటు కుటుంబ,ఆర్థిక సమస్యలు మరింత తీవ్రం అవుతాయని అన్నారు.కార్మికుల్లో ఎక్కువగా మద్యపానం, తంబాకు, బీడీ,సిగరెట్ త్రాగడం లాంటి దురలవాట్లు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ అలవాట్ల ద్వారానే అనేక శారీరక,మానసిక సమస్యలు వస్తున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల కార్మికులు రెగ్యులర్గా వైద్య పరీక్షలు చేసుకోవడం, ఆరోగ్య అలవాట్లను కల్గి వుండడం, పోషకాహారం,తగినంత విశ్రాంతి, మానసిక ఆరోగ్య సేవలు పొందటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఆరోగ్యం మొదటి ప్రాధాన్యత కావాలనే సందేశాన్ని ప్రతి కార్మికుడు తెలుసుకోవాలని,మానసిక సమస్యల నుండి బయటపడేందుకు మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్,ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత,బూర శ్రీమతి,కొండ ఉమ కార్మికులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ స్వాగతం పలికారు. సిబ్బంది పరేడ్, పోలీస్ స్టేషన్ రికార్డులు, స్వాధీనం చేసుకున్న వాహనాలు, కిట్ల వినియోగం వంటి అంశాలను పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్, ఈ-సమన్లు, టీఎస్‌కాప్, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ టూల్స్, ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాల వంటి టెక్నాలజీలను ప్రతిరోజూ విధుల్లో వినియోగించాలని సూచించారు. పెండింగ్ కేసులను వేగంగా నివారించాలని, విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిని సెక్టార్లుగా విభజించి గ్రామ పోలీసులను కేటాయించాలని, కొత్తగా చేరిన కానిస్టేబుళ్లు అన్ని విధులు నేర్చుకోవాలని తెలిపారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిఘా పెంచాలని ఆదేశించారు.స్టేషన్ రికార్డు నిర్వహణ, పర్యవేక్షణ సంతృప్తికరంగా ఉందని కమీషనర్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాంబమూర్తి, చీనా నాయక్, సంజీవ్ పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ పై విస్డం విద్యార్థుల అవగాహన ర్యాలీ

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన విస్డం స్కూల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు బుధవారం ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, ప్రమాదాలపై రాయికల్ మండల కేంద్రం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్,హెల్మెట్, సీట్ బెల్ట్, వాహనాల వేగం నియంత్రణ, జీబ్రా క్రాసింగ్,రోడ్డు మలుపులు, వంతెనలు వంటి సూచికల నమూనాలను తయారు చేసి కూడలి ల వద్ద ప్రదర్శించారు.రోడ్డు భద్రత, జాగ్రత్తలకు సంబందించిన నినాదాలను నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారు.విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్, ద్విచక్ర వాహనాలు, కార్లు, మొబైల్,వంటి వేశధారణలు వేసి,అందరి చేత ట్రాఫిక్ నియమాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ అవగాహన ఆ ర్యాలీని ప్రారంభించి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న రాయికల్ ఎస్ఐ సుధీర్ రావ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, విద్యార్థి దశలోనే పిల్లలకు ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించే విధంగా వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తు న్నానని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ కు పోలీస్ శాఖ యొక్క సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**కొడిమ్యాల సూర్య**



మండల కేంద్రంలో 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం లిఖితః పురమైన అతి పెద్ద రాజ్యాంగం రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు బీసీలకు కార్మికులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో పర్లపెల్లి ప్రసాద్,ఎలా గుర్తి రవి అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పర్లపెల్లి ఆనందం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోలా పురం రమేష్ మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక అరుణ్ నేరెళ్ల రాజయ్య పెంట రామయ్య కొత్తూరు శంకర్ కొత్తూరి మహేష్ చిట్టి పాక రమేష్ కొత్తూరు కొండయ్య కట్ల చిరంజీవి మల్లారపు రాజయ్య బొమ్మ సురేష్ జోగినపల్లి వెంకటేశ్వరరావు లింగాల చిన్న అజయ్ సుంకే సంతోష్ కోలాపురం శంకర్ పెంట రాజయ్య కొత్తూరు ఆశయ పెంట మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలి.

**- టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.**

**సూర్య జగిత్యాల**



సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం డీఎస్సీ వంటి కఠినమైన పోటీ పరీక్షలు రాసి ఉద్యోగాల్లో చేరి, అప్పటి నుంచి నిరంతరం బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ఇప్పుడు మళ్లీ టెట్ తప్పనిసరి చేయడం అన్యాయమని తెలిపారు. టెట్‌లో మొత్తం 150 మార్కులలో భాషోపాధ్యాయుల భాషకు కేవలం 30 మార్కులే ఉండగా, తమకు సంబంధం లేని ఇతర అంశాలకు 120 మార్కులు ఉండడం సరైన విధానము కాదన్నారు. ఈ విధానం భాషా ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేస్తోందన్నారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, అది సాధ్యం కానట్లయితే 150 మార్కులలో 60 శాతం సంబంధిత సబ్జెక్ట్ కాంటెంట్, 40 శాతం ఇతర అంశాలు ఉండే విధంగా సిలబస్‌లో మార్పులు చేసి, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలని వేల్పుల స్వామి యాదవ్ కోరారు.

# నవీన నాగరికతకు రాజ్యాంగం నాంది..

### - గడపగడపకు రాజ్యాంగాన్ని చేర్చడమే లక్ష్యం - బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సామాజిక రచయిత, కాలమిస్ట్ సంపతి రమేష్ మహారాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే ప్రకరణాలు, నిబంధనల సమాహారం మాత్రమే కాదని, ఇది నవీన నాగరికతకు నాంది పలికే ఒక సజీవ పత్రం అన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక అత్యున్నతమైన గ్రంథాన్ని మనకు అందించారన్నారు. భారత ప్రజల సంపూర్ణ ఆమోదం పొందడం, పౌరుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం నిలబడడం వల్ల ఇప్పటికి గొప్పగా వర్ధిల్లుతుందని, కోట్లాది ప్రజలకు విముక్తి కల్పించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు విధేయతగా ఉండాలన్నారు. అణగారిన వర్గాల ప్రశ్నించే ఆయుధం రాజ్యాంగం అని, సమానత్వాన్ని అర్థం చేసుకోవాలంటే బాల్య దశ నుంచి రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా రాజ్యాంగ విలువలను తెలుసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పుస్తకాలను ఉచితంగా బహుకరిస్తున్న బహుజన సేన సంస్థను అభినందించారు. బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజం రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతి గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంగా గత రెండు సంవత్సరాల నుండి రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దేశ ప్రజలందరూ రాజ్యాంగం పై అవగాహన పెంచుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముసాయిదా కమిటీ చైర్మన్గా 284 కమిటీ సభ్యులతో రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, నేదూరి రాజు, ఎస్.కె ఫైజన్, ఎస్.కె అబ్దుల్ విక్రమ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ కార్మికులకు సంబంధించిన సమస్యలపై సిరిసిల్ల మున్సిపల్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టి సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలు పణంగా పెట్టి పట్టణ ప్రజలకు అనేక సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, మున్సిపల్ కార్మికులకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆన్లైన్ పోర్టల్ లో మున్సిపల్ లో పనిచేస్తున్న ఉద్యోగ,కార్మికులందరి పేర్లను నమోదు చేయాలని అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు సంబంధించి 2009 నుండి 2012 వరకు ఇతర కార్మికులకు సంబంధించిన పెండింగ్ పిఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్మికులందరికీ ఈ.ఎస్.ఐ కార్డులు,మున్సిపల్ కార్మికులకు ఒంటి పూట పని విధానం, కార్మికులందరికీ మున్సిపల్ ద్వారా ఐడెంటిటీ కార్డులు అందించి బీమా సౌకర్యం,మున్సిపల్ లో వాటర్ సప్లై,విద్యుత్ సరఫరా ఇంజనీరింగ్,ఇతర విభాగాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి రావలసిన 5 నెలల పి.ఆర్సి బకాయి డబ్బులు వెంటనే అందించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, నక్క దేవదాస్,సందుపట్ల పోచమల్లు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్,పట్టణ అధ్యక్షులు ఏర్పుల బాలయ్య,బాబా కిషన్గ,డ్డం విజయ,ఉమ,మమత,మల్లేశం,నరేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి.

### - బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ చెన్నమనేని వికాస్ రావు

**సూర్య, కోనరావుపేట**



కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత రెండేళ్లుగా సర్పంచులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిధులను తీసుకొచ్చే సర్పంచ్ నే ప్రజలు ఎన్నుకోవాలని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు లేవని రాష్ట్రం అప్పుల పాలు అయిందని చెప్తున్నారు. మరి ఈ ప్రభుత్వం బలపరిచిన సర్పంచ్ని గెలిపిస్తే నిధులు ఎక్కడినుండి తీసుకువస్తారన్నారు. ప్రజలు ఆలోచించి సర్పంచ్ను ఎన్నుకోవాలని అన్నారు. ప్రభుత్వం రెండేళ్ల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వృధా అవుతున్నాయని అవి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయనే ఉద్దేశ్యంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్యాస్ ,రేషన్ బియ్యం, రోడ్లు సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తన ఎంపీ నిధుల ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్, బోర్ వెల్స్, విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అలాగే ప్రజలు గ్రామాల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా గెలిపిస్తే రూ.10 లక్షలు గ్రామ అభివృద్ధికి ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు,ఎంపీ బండి సంజయ్ వారి వెంటే ఉంటారన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బాలాజీ, మాజీ జడ్పిటిసి అన్నపూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ రవి, నాయకులు సురేష్ గౌడ్ వికాస్ అభిషేక్ విజయ్ నాయకులు పాల్గొన్నారు.



## డి.ఎస్.పి నాగేంద్ర చారిని కలిసిన పద్మశాలి నూతన పాలకవర్గం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారిని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించారు. ఇటీవల జరిగిన సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన పాలక వర్గ సభ్యులు సిరిసిల్ల డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగేంద్ర చారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే శాలువాతో ఘనంగా సత్కరించారు. సంఘ అభివృద్ధికి,గుడి నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య,మోర రవి,కోశాధికారి యెల్లె శ్రీనివాస్,డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రమాదానికి కారణమైన నిందితుడికి 4 నెలల జైలు శిక్ష 200 రూపాయల జరిమాన.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాద కేసులో అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన నిందితుడు అడువాల నరేష్ కు న్యాయస్థానం నాలుగు 4 నెలల జైలు శిక్షతో పాటు రెండు వందల రూపాయలు జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన షేక్ ఫజల్ రహమాన్, 2020 జూలై లో తన స్నేహితుడిని ఉప్పరిపేట గ్రామానికి విడిచి, తన మోటార్ సైకిల్ పై తిరిగి ఇంటికి వస్తున్నాడు. జగిత్యాల%–%నిజామాబాద్ ప్రధాన రహదారిపై స్వప్న దాబా వద్దకు చేరుకునే సరికి, జగిత్యాల వైపు నుండి చలగల్ దిశగా అతివేగంగా, నిర్లక్ష్యంగా మోటార్ సైకిల్ నడుపుతూ వస్తున్న అడువాల నరేష్, షేక్ ఫజల్ రహమాన్ మోటార్ సైకిల్ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బాధితుడికి తల, ముఖం, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్కు తరలించడం జరిగింది. బాధితుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్.ఐ అనిల్ కేసు నమోదు చేసి, విచారణ జరిపి, నిందితుడిపై ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి శ్రీనిజ కొహిర్కర్ , నిందితుడికి 4 నెలల జైలు శిక్ష రెండు వందల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి

### - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు :జివి రామకృష్ణారావు

**సూర్య - మానకొండూర్ :**

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలు నిజంగా మరువలేనివి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు అన్నారు. మండలంలోని చెంజర్ల గ్రామంలో తెలంగాణ అమరవీరుడు సుధగోని రాజేష్ గౌడ్ విగ్రహాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అయినా ముఖ్యఅతిథిగా హాజరై రాజేష్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఎందరో వీరులు, ముఖ్యంగా విద్యార్థులు, నాయకులు, పోలీసులు, తమ ప్రాణాలను అర్పించారు, వారి త్యాగాల ఫలితంగానే నేడు ఈ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ అమరవీరుల స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బొల్ల వేణుగోపాల్, గడ్డి గణేష్, సామంతుల శ్రీనివాస్, రామంచ గోపాల్ రెడ్డి, వంగల మధుసూదన్, పడాల శంకరయ్య,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా సాగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య సిరిసిల్ల టౌన్**



శ్రీశాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీనివాసుని కళ్యాణం వైభవంగా జరిగింది. సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మార్గశిర మాసం శ్రవణా నక్షత్ర సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం రాజూరి మాధవి వంశీశోభన్,పోకల లావణ్య సుమన్ దంపతుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఇట్టి కళ్యాణాన్ని వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల సమక్షంలో నిర్వహించారు.

## కోట్లాది ప్రజల ఆత్మగౌరవానికి పునాది,రాజ్యాంగ నిర్మాణం

### - సింగం ప్రసాద్

**సూర్య కోనరావుపేట**

భారత రాజ్యాంగ నిర్మాణం కోట్లాది ప్రజల ఆత్మగౌరవ స్థాపనకై రూపుదిద్దుకున్నదని సామాజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, అనంతరం 2కె రన్ నిర్వహించారు. పాల్గొన్న వారికి మెడల్స్, మొమెంటోలు పంపిణీ చేసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాలకు ఆశావహ దారిని చూపిందని, యువత ఆయన ఆశయాలను నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు తుంగ శివరాజు, మండల అధ్యక్షులు మందాల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు యాస శ్రీనివాస్, అంగూరి సుధాకర్, బడే ప్రకాష్, రంజిత్, యాస ప్రశాంత్, శ్రీహరి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి సత్కారం

### - స్థానిక ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘ చర్చ

**సూర్య, వేములవాడ:**



వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ నేతృత్వంలో నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తాము చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడికి వివరించారు.ముఖ్యంగా మరికొద్ది రోజుల్లోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు యూత్ కాంగ్రెస్ ఏ విధంగా చురుకుగా పనిచేయాలి, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలును ప్రజల్లోకి ఎలా సమర్థవంతంగా తీసుకెళ్లాలి అనే అంశాలపై మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి యువతరం అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై జిల్లా అధ్యక్షుడు వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో కూడా విజయపథంలో నడిపించేందుకు యువతరం అత్యంత కీలకంగా వ్యవహరించాలని నేతలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గాన్ని తిరుగులేని కాంగ్రెస్ కంచుకోటగా మార్చేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ స్థాయి నుండి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగం మురళి, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ ఎన్నారం సాగర్, చంద్రుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాలు, వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చెట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, కొనరావుపేట కో-ఆర్డినేటర్ నవీన్, మైనార్టీ పట్టణ సయ్యద్ పాషా, సందెల శశికుమార్, ఇర్ఫాన్, రాజేందర్, నవీన్, పాండు, జాన్సన్, శేఖర్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ప్రాముఖ్యత ను అందరు తెలుసుకోవాలి

### - ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను అందరు తెలుసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జిఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉద్యోగులందరూ రాజ్యాంగ ప్రవేశికను చదివారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్-26న ఆమోదించబడిన సందర్భంగా 2015 నుండి ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, రవి కుమార్, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు బి.టి.మురళీకృష్ణ , ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, విభాగాధిపతులు జనార్ధన్ రెడ్డి, కె.ఐలయ్య, సునీల్ ప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి దృఢమైన పునాది రాజ్యాంగమే

### - బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



భారతదేశ ప్రజాస్వామ్యానికి దృఢమైన పునాది రాజ్యాంగమేనని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26న దేశమంతటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీన్నే సమ్మిదాన్ దివస్, జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటామని వెల్లడించారు. 76 ఏళ్ల భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి, జాతీయ ఐక్యతకు పునాదిగా నిలిచిందన్నారు.రాజ్యాంగం మన హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలకు దిశానిర్దేశం చేసిన అత్యంత ప్రామాణిక గ్రంథమని, రాజ్యాంగంలో ప్రతిఫలించిన విలువలను కాపాడుతూ, దేశ అభ్యున్నతికి కట్టుబడి ముందుకు సాగుదామని గోపి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఆఫీస్ ఇంచార్జ్ భాగయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు మోర శ్రీహరి, పట్టణ కార్యదర్శి సూరం వినయ్,బిజెపి సీనియర్ నాయకులు ఉరగొండ రాజు,శేఖర్, చొక్కి శ్రీనివాస్, జిందం సంతోష్, మల్లికార్జున్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంతకాల సేకరణ ఉద్యమానికి శ్రీకారం

### - బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ప్రజల కలలను ధ్వంసం చేసిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు మనమంతా నడుము కడదాం.రెండు పార్టీల మోసాలను ఎండగడుతూ వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు బిజెపి సంతకాల సేకరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది.ఎన్నో పోరాటాల తర్వాత ఎన్నో ఆకాంక్షల నడుమ సకల జనులు కొట్లాడుకొని సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రం బిఆర్ఎస్,కాంగ్రెస్ పాలనలో ఆగమైందని,ఇచ్చిన ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తీసుకు వెళ్తూ సంతకాల సేకరణ చేసేందుకు బిజెపి ముందుకు వచ్చిందంటూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ లో బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కరపత్ర రూపంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు.హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతూ సంతకాల సేకరించారు.ఈ సందర్భంగా దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రికల్ స్కూటీ,ఆటో కార్మికుల కు సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోడం రవి, శేఖర్,రామారావు,విజయ్,ప్రవీణ్,మహిళా మోర్చా నాయకురాలు కౌసల్య,లతా,రేఖ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై మాటతప్పిన కాంగ్రెస్ సర్కార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మాట తప్పిందని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ దాసరి ఉషా మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ, బిసిలకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన 42శాతం రిజర్వేషన్ల కోసం పార్టీలతో సంబంధం లేకుండా మద్దతు లభించిందన్నారు. అయినా న్యాయపర చిక్కులను సాకుగా చూపుతూ బిసి రిజర్వేషన్లను అగ్రవర్ణాలు ఆపుతున్నాయని దుయ్యబట్టారు. జీవో9 రద్దు చేసి, కొత్త జీవోను ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ కుటిలనీతికి అద్దం పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42శాతం రిజర్వేషన్లు జనాభాపరంగా బీసీలకు హక్కుగా దక్కాల్సినవని, అవి పాలకులు వేసే భిక్షంకాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ బిసి తీవ్రంగా ప్రతిఘటించాలని ఉషా పిలుపునిచ్చారు. ప్రతీ ఇంటినుండి ఒక బిసియోధుడు బయటకు వచ్చి సత్తాచాటలని ఆమె కోరారు. ఈ నిరసనలో వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, వైస్ చైర్మన్ కొండి సతీష్, కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, భూమేష్, ఆసరి రాజయ్య యాదవ్, కన్న రమేష్ గౌడ్, తోట రాజ్ కుమార్, భూమయ్య, కొండయ్య, అలువాల రాజేందర్, కలవేన రాజేందర్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటలతో రైతులకు మేలు

### - హార్టికల్చర్ అధికారి మంజువాణి

**సూర్య, హుజురాబాద్**



రైతులు మారుతున్న కాలాన్ని అనుగుణంగా నూతన పంటల సాగు పై దృష్టి పెట్టాలని, ఆయిల్ ఫామ్ పంటలతో రైతులకు మేలు కలుగుతుందని హుజురాబాద్ హార్టికల్చర్ అధికారిని బి. మంజువాణి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో రైతులకు ఆయిల్ ఫామ్ పంటల పై అవగాహన సదస్సు చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని, ఈ పంట రైతులకు భావి తరాల పంటగా అవుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాంప్రదాయ నూనె గింజల కంటే 4 నుంచి 5 రేట్ల అధిక దిగుబడి ఉంటుందన్నారు. ఒకే భూమిలో 4 రకాల పంటలు సాగు చేసి మూడింతలు అధిక ఆదాయం పొందవచ్చని ఆమె అన్నారు. పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు, దిగుబడి వచ్చు విధానం, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, మొక్కకు ఇవ్వవలసిన పోషకాలు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు, గెలలు కోసే విధానం, అంతర పంటలతో వచ్చే ఆదాయం గురించి ఆమె రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ తోట ఒకసారి వేస్తే 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తుందని, 7 ఏండ్ల నుండి అంతర పంటగా కోకో, వక్క, జాజికాయ సాగుతో వంద ఏండ్ల వరకు ఆదాయం పొందవచ్చని అన్నారు. డ్రిప్పు పరికరాలకు 80 - 100 శాతం సబ్సిడి, పంట సాగుకు ఎకరానికి 4200 నాలుగేండ్ల వరకు ప్రభుత్వం నుండి కల్పించిన సబ్సిడి ఉంటుందని ఆమె అన్నారు. ఈ సదస్సులో సింగిల్ విండో కార్యవర్గం శంకర్, ప్రభాకర్ రెడ్డి, సాయిలు, లక్ష్మారెడ్డి, అనసూయ, బ్యాంకు సీఈవో గోస్కుల వివేకానంద, రైతులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు తీవ్ర అన్యాయం

### - టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 17 శాతం బీసీ రిజర్వేషన్లు బీసీలను మోసం చేయడమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన,బీసీలకు కేటాయించిన కేవలం 17 శాతం రిజర్వేషన్ అనేది వారిని మోసం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రంలోని మొత్తం 12,375 గ్రామాలలో కేవలం 2,176 గ్రామాలు మాత్రమే బీసీలకు కేటాయించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెడ్డి కుల అహంకారాన్న ప్రదర్శించారని, ఇంత దారుణమైన తీర్పునిచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని,తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోని బీసీ ఎమ్మెల్యేలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి, బీసీలకు మద్దతుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు,లేకపోతే వారు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు.నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేతను ప్రకటించినప్పుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అడ్డు చెప్పడాన్ని ఆయన కుల రాజకీయాలకు పరాకాష్టగా అభివర్ణించారు. బీసీలు ఏకమై ఈ రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోసి,బీసీ రాజ్యాధికారాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికలలో బీసీలు ఏకమై, రెడ్డీలను ఓడిస్తారని హెచ్చరించారు.సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే బీసీ అభ్యర్థులందరికీ టీఆర్పీ అండగా ఉంటుందని ఉదయ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గుండవేనా స్వామి,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు అడ్లూరి గంగారాం,ఉమ్మల్ల రాజేందర్, బొప్పు జాషువ,నంపూలి శివదాస్,బెజంకి రమేష్,పోలుదాసరి రాజయ్య,నర్ల శ్రీనివాస్, కంపల్లి మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ నామినేషన్ పత్రాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించారు.బుధవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా నిబద్ధతతో, క్రమశిక్షణ తో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబం ధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్‌కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసు కునే విధం గా వారికి తెలియ జేయా లని సూచిం



చారు. అభ్యర్థుల అన్ని వివరాలు అఫిడవిట్ లో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అఫిడ విట్ తిరస్కరించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రా లు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమ తులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. కాపీలు వాడవద్దని, వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్‌గా ఉండాలి. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని,ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డిఓ ను సంప్రదించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు మధుసుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న రేవంత్

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వన తడుపుల అంజయ్య

**సూర్య కోరుట్ల రూరల్**

బీసీ వర్గాలను మరొక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని అలాగే ఎస్సీ వర్గాల ను మొదటికే మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని రేవంత్ ఇంకా పక్షం నిర్ణయా లతో బీసీలను ఎస్సీలను ప్రభువులకు ప్రభువులక గురిపెడుతూ ఆయన తనకూలంగా రిజర్వేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారని బీసీల ఓట్లతో గెలిచిన రేవంత్ బికిం బీసీలను మోసం చేయడం ఘోరమైన చర్య అని బీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్తో 42%. బీసీల కోట బిల్లు ప్రవేశపెట్టి అధికారకంగా పార్టీ ఎల క్షన్లకు ముందుకు వెళుతుందని చెప్పినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటి పిసిసి అధ్యక్షు డిగా, ఢిల్లీ పెద్దలందరి ముందు పెద్ద ఎత్తున సభ నిర్వహించి వివిధ కుంటి కారణాలు చెబుతూ హైకోర్టులో వచ్చే నెల 12వ తారీఖున వాదోపవా దాలు వినిపించవలసిన అవసరం ఉన్నా కూడా ఇంత తొందరగా హడావిడిగా ఇటు బీసీ బిడ్డల ను అటు ఎస్సీలను అడ్డంగా మోసం చేయడానికి ఈ యొక్క రిజర్వేషన్లు పెట్టి సర్పంచుల్లో సగభాగం కూడా బీసీలకు కోలుకోలేని రీతిలో ఉన్నాయని. మంచిర్యాల జిల్లాలో కొన్ని మండలాల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీల కు రాలేదని తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి వనతడుపుల అంజయ్య దుయ్య బట్టారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో మంత్రు లుగా ఉన్నటువంటి కొంతమంది మంత్రులు కూడా బాహాటంగా పత్రికాముఖంగా బీసీలకు అన్యాయం జరిగింది అనడం విడ్డూరంగా ఉంద న్నారు కనీసం ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ వరకు కూడా బీసీలకు సరైన న్యాయం జరుగుతుందన్న ఆశ లేదని ఇలాంటి సర్కార్లు నమ్మి మోసపోయి ఓట్లు వేయవద్దని చెప్పిన మాట మీద నిలబడని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అంజయ్య అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొంతమందికే చీరలు పంపిణీ చేశారని అది కూడా సగం వారికి రాలేవని, చేయవలసిన పథ కాలు మరెన్నో ఉన్న వాటిని నెరవేర్చకుండా కేవ లం చీరలు మాత్రమే ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వలేని పరిస్థితుల్లో 2500 పెన్షన్ ఇవ్వలేని వారు స్కూటీలు ఇవ్వలేనివారు ఇంకా అనేక పథకాలను వివిధ సంక్షేమ పథకాలను పక్కన పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించే ముం దు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను ఓట్ల కోసం మభ్యపెడుతున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు తక్షణం వాయిదా వేయాలని డిమాండ్..

### - బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ

**సూర్య కోరుట్ల టౌన్**



సర్పంచ్ ఎన్నికలను తక్షణమే వాయిదా వేసి 46వ జీవోను వెంటనే రద్దు చేస్తూ బీసీలకు న్యాయం చేయాలని బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ డిమాండ్ చేశారు. కోరుట్లలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానం నిలబెట్టుకోలేదని ఆయన ఆరోపిం చారు.కులగణన ఆధారంగా జీవో నంబర్ 9ను ప్రభుత్వం జారీ చేసినప్పటికీ,కోర్టు స్టే విధించిన నేపథ్యంలో కేసు ఇంకా పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వం కొత్తగా జీవో 46ను జారీ చేసి రిజర్వేషన్లు మళ్లీ 22 శాతానికి తగ్గించిందని గోపికృష్ణ విమర్శించారు.జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను ప్రభుత్వం మోసం చేసిందని,బీసీ సమాజం మొత్తం ఏకమై ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి,పీసీసీ అధ్యక్షులు, మంత్రులు పదేపదే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు కానీ చివరికి బీసీలతో విశ్వాసఘాతం జరిగిందని ఆయ న మండిపడ్డారు.తమిళనాడు మాదిరిగా రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు.బీసీలు,ఎస్సీ-ఎస్టీలు ఏకమై అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సిన అవసరముందని గోపికృష్ణ పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని అనంతారం, అనంతగిరి, సిరికొండ గ్రామాలకు చెందిన పలువురు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆ బాధిత కుటుంబా లను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరా మర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయా గ్రామాలలో రసమయి కలియ తిరుగుతూ అవ్వలను, యువకులను,గ్రామస్థులను ఆప్యాయంగా పల్కరించి వారి సమస్యలను,గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహా రెడ్డి, మాజి సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి లు, నాయకులు తదితరులు వున్నారు.

## బీజేపీతోనే రాష్ట్రం సస్యశ్యామలం

### - బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్
### - కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల నుండి సంతకాల సేకరణ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని అన్ని వార్డు లలో బూత్ స్థాయి అధ్యక్షులు ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ వైఫల్యాలపై సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మోసపూ రిత వాగ్దానాలతో ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలలో అమలు పరచడంలో వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను వారికి అందజేసి, వారి ఇష్టం మేరకు సంత కాలు తీసుకున్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లా డుతూ రానున్న స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలలో బిజెపికి మద్దతు ఇచ్చి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీతోనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని తెలిపారు.

## వృద్ధులకు జెరియాట్రిక్ వైద్య సేవలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని పాత బస్ స్టాండ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో శుక్రవారం నవంబర్ 28 వ తేది న ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక జెరియాట్రిక్ ఉచిత వైద్య సేవలు, కన్స ల్టేషన్ కార్యక్రమాలను జిల్లా లోని వయో దికులు సద్వినియోగం చేసుకోవా లని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కోరారు. బుధవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ సిటి జెన్లు డయాబెటిస్, రక్తపోటు, గుండె, మూత్రపిండాలు, శ్వాసకోశ సమ స్యలు, పక్షవాతం, మధుమేహం వంటి వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్స పొందవచ్చని, అలాగే, ఫిజియోథెరపీ సేవలు కూడా అందు బాటులో ఉంటాయని హరి అశోక్ కుమార్ వివరించారు.

## సందేశాత్మక చిత్రం కలివి వనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాజ్ నరేంద్ర దర్శక త్వంలో నిర్మించిన చిత్రం కలివి వనం సేవ్ ఫారెస్ట్ సేవ్ లైఫ్ అనే నినాదంతో రూపొందించిన చిత్రం అని ముందుతరాలకు ఇది చాలా ఆలోచించేవిధంగా ఉంటుందని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు కొనియాడా రు. బుధవారం స్థానిక శ్రీనివాస థియేటర్ ప్రదర్శిస్తున్న సందర్భంగా ఈ కలివి వనం చిత్రంలో నటించిన జగిత్యాలకు చెందిన న్యాయవాది నటుడు భూసారపు శ్రీనివాస్ గౌడ్ ను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిషత్తులో మరిన్ని చిత్రాలలో నటించి జగిత్యాల జిల్లాకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సేవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సంకోజి వెంకట రమణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, పదాల సత్యం, జగి త్యాల జిల్లా పోపా కార్యదర్శి దండే గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**




ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాం గ దినోత్సవ కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కళాశాల ప్రిన్సిపల్ కే వేణు మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ పి తిరుపతి,కళాశాల అధ్యాపకులైన జయపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ నర్సయ్య, సుమన్, దీక్షిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**సూర్య, జగిత్యాల**

గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రపంచ మేథావీ,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత బాబసాహబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్య క్షతన వ్రాసిన రాజ్యాంగం 26 నవంబర్ 1949న మన భారత రాజ్యాంగం ఆమోదం పొందిన దినోత్సవం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కచ్చు కొమురయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ వాదులు అమూల్యమైన మన "భారత రాజ్యాంగం" ఆమోదించిన దినోత్సవం సందర్భం గా మన భారతీయ పౌరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పుర ప్రముఖులు నర్సా పురం రవీందర్, తాడూరి సత్యనారాయణ, ఆవుల సత్యం, చౌటపల్లి తిరు పతి, కలకోట సత్యం, భోజనపు శ్రీనివాస్, సిరి కొండ తిరుపతి, చెవుల మాద్ది, సంతో ష్, చెవులమద్ది రమేష్, తాడూరి వంశీ కృష్ణ, అంజయ్య, లక్ష్మణ్, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభివృద్ధిలో అస్పష్టత...

**- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత కరువు - 1500 లబ్ధిదారులకు మొండిచేయి**
**- నచ్చినవారికే 144 మంది లిస్టులో ప్రాధాన్యత - నిర్మాణం పూర్తిగాకే డబుల్ బెడ్ రూం ఫ్లోరింగ్ కుంగుబాటు**
**- బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు - బీఆర్ఎస్ పట్టణ శాఖ వెల్లడి**



**సూర్య, వేములవాడ**

డబుల్ బెడ్ రూంలపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను బీఆర్ఎస్ పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాణం పూర్తిగాకే ఫ్లోరింగ్ కుంగిందని అర్ అండ్ బి వివరణ ఇచ్చిందని స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ సెస్ డైరెక్టర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, నీలం శేఖర్, మారం కుమార్‌లు మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధికి రంగులు వేసిట్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో పేదల కోసం గత ప్రభుత్వంలో బస్ డిపో వద్ద డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంట్ కోసం ప్రభుత్వ భూమిని సేకరించి దాదాపు 144 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ప్రణాళిక సిద్ధం చేసి పునాది నుండి స్లాబ్ వరకు నిర్మించిన తరుణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఈనాడు వాటికి ఇందిరమ్మ ఇల్లు అని పేరు పెట్టి పేదలకు ఇస్తామని, కేవలం వాళ్లకు నచ్చిన వాళ్లకే 144 మంది లిస్ట్ లో పేరు చూపించి, స్థలాలు లేని దాదాపు 1500ల మంది లబ్ధిదారులకు మొండి చేయి చూపించారన్నారు. అర్హత గల నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి పేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలను పరిశీలించడానికి వెళ్లారని, కానీ అక్కడ అధికారుల వైఫల్యమో, సమన్వయ లోపము తెలియదు కానీ, ఒకేసారి చాలామంది ఇంకా అసంపూర్తిగా గత రెండు సంవత్సరాల నుండి ఎలాంటి మరమ్మత్తు పనులు చేయక, రాగడి నేల కావడంతో పూర్తి కాని ఫ్లోరింగ్ మీద నిలబడడంతో కుంగడం జరిగిందన్నారు. దీనిపై ఆర్అండ్బి డిఈ భద్రయ్య మీడియాలో వివరణ ఇచ్చారని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం జరిగినప్పుడు కేవలం ఫ్లోరింగ్ సిమెంటు, కాంక్రీటు కలుపు కోవడానికి మాత్రమే నామమాత్రంగా వేసామని తెలిపారని, పూర్తిస్థాయిలో ఫ్లోరింగ్ నిర్మాణం కాలేదని వారే స్పష్టంగా చెప్పారని తెలిపారన్నారు. కూలితే కేసీఆర్ పేరు, లేదంటేట్ కాళేశ్వరం పేరు తీయడం కాంగ్రెస్ వాళ్లకుగ్ అలవాటైపోయిందని మండిపడ్డారు. ధైర్యం ఉంటే, అధికారులతో విచారణ చేపట్టి నాణ్యత లోపించినట్లయితే పునాది నుండి మొదలుపెట్టి, పూర్తి చేసి అర్హులకు ఇందిరమ్మ పేరు పెట్టి ఇల్లు ఇవ్వాలని సూచించారు. అభివృద్ధినీ స్వాగతిస్తామని స్పష్టతనిచ్చారు. అసత్యపు ఆరోపణలు చేసినట్లయితే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, ముద్రకోల వెంకన్న, నాయకులు వాసాలా శ్రీనివాస్, అంజద్ పాషా, ఉమర్, సత్యనారాయణ రెడ్డి, మంత సందీప్, దమ్మ భాస్కర్, రాకేష్, రఫిక్, షాహిద్, అసద్, మేడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**- సింగరేణి జెఏసి యూనియన్ డిమాండ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సింగరేణి జెఏసి యూనియన్(ఏఐటియుసి,ఐఎన్టీయూసీ, సిఐటియు, టిబిజికెఎస్) నాయకులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆర్జీ-3, ఏపిఏ జిఎం కార్యాలయం ముందు జేఏసీ నాయకులు ధర్నా నిర్వహించారు. భారత దేశంలో అనేక పోరాటాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో భారత ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్ల అమలుపై ఆందోళనలను, అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న పరిశ్రమల వివాదాల చట్టం, ఫ్యాక్టరీ చట్టం, వేతన చట్టం, గ్రాట్యుటీ చట్టం, మైన్స్ చట్టం వంటి చట్టాల ద్వారా కార్మికులకు ఉన్న పలు ప్రధాన హక్కులు కొత్త కార్మిక కోడ్‌ల వల్ల బలహీనపడుతున్నాయని, ఇవి బలహీన పడడం వల్ల సింగరేణి ఉద్యోగుల సంక్షేమం నేరుగా ప్రభావితమవుతుందన్నారు. ప్రస్తుతం భారత ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన లేబర్ కోడ్ లు ఉద్యోగుల ప్రస్తుత హక్కులపై ముప్పుగా మారాయని, ఉద్యోగ నిర్మూలన, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్, వివాద పరిష్కార పద్ధతులలో మార్పులు ఉద్యోగ భద్రతపై అనిశ్చితిని ఉద్యోగ భద్రతకు ప్రమాదంను పెంచుతున్నాయన్నారు. కోల్ మైనింగ్ వంటి ప్రమాదకర పరిశ్రమలో ఉద్యోగ రక్షణ చట్టాలు ప్రత్యేకంగా బలంగా ఉండాలని, కొత్త కోడ్ యూనియన్ గుర్తింపు, సామూహిక చర్చలపై పరిమితులను పెంచుతున్నాయన్నారు. ఇది పనిస్థలంలో ప్రజాస్వామ్య ప్రతినిధిత్వాన్ని తగ్గించి, దేశంలో ఆరోగ్యకరమైన పారిశ్రామిక సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారంలో యూనియన్ల పాత్రను, యాజమాన్యంతో బేరసారాల సామర్థ్యాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. కొత్త కోడ్‌లు పని గంటలు పెంచే అవకాశాలను, అదనపు సమయ నిబంధనలను సడలించాయని, మైనింగ్ ఏరియాల్లో ఎక్కువ పని గంటలు ప్రమాదాలను ఆరోగ్య సమస్యలను పెంచుతాయన్నారు. పని గంటలు, భద్రతపై తీవ్రమైన ప్రభావం పడుతున్నదని, అందుకే ప్రస్తుతం మైన్స్ యాక్ట్‌లో ఉన్న రక్షణలు యదావిధిగా కొనసాగాల్సి ఉంటుం దన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలకు నష్టం కలిగించగల మార్గదర్శకాలు ఉన్న నూతన కార్మిక కోడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయడానికి అంగీకరించేది లేదని, మైన్స్ చట్టం, ఐడి చట్టం, ఇతర ఉద్యోగ సంక్షేమ చట్టాల్లో ఉన్న రక్షణలను పూర్తిగా కొనసాగించడానికి గతం నుంచి కొనసాగుతున్న చట్టాలను యధావిధిగా కొనసాగించాలని,కొత్త కోడ్లు కార్మిక వర్గ ప్రయోజనాల కోసమే ప్రతిపాదిస్తున్నట్లయితే భారత ప్రభుత్వం దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలతో చర్చించి వాటి ఆమోదం మేరకే మార్పులు చేయాలని, కాని ఏకపక్షంగా పరిశ్రమల అధిపతులకు పెట్టుబడుదారులకు దాసోహంగా ఉన్న నూతన కోడ్ లను అంగీకరించేది లేదన్నారు. శాశ్వత, టెంపరరీ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ తదితర ఏ ఉద్యోగికి వేతనాలు, అలవెన్సులు, భద్రత రక్షణలు లేదా సంక్షేమ ప్రయోజనాల్లో తగ్గింపు ఉండదని స్పష్టమైన హామీ నూతన లేబర్ కోడ్ లలో లేని కారణంగా భారత కార్మిక వర్గం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. అందువల్ల,నూతన కార్మిక కోడ్లు సింగరేణి ఉద్యోగులపై మాత్రమే కాక దేశంలోని అన్ని వర్గాల కార్మికులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపే అవకాశమున్న కారణంగా ఈ కోడ్ అమలును తిరస్కరిస్తూ ఉద్యోగుల ప్రయోజనాలను రక్షించేందుకు గత 29 కార్మిక చట్టాల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక వర్గ ప్రయోజనాల సంరక్షణ కోసం కార్మిక సంఘ ప్రతిఘటనను యాజమాన్యాలు ప్రభుత్వాలు ఎదుర్కోక తప్పదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మడ్డి ఎల్లయ్య (ఏఐటియుసి), టి.రాజిరెడ్డి(సిఐటియు), కె.సదానందం(ఐఎన్టీయూసీ), టిబిజికెఎస్ ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి,కేశవరావు, బోయినపల్లి శ్రీకాంత్ రావు, వీరగోని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేసింది

**- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేసిందని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ మహిళలకు నెలకు ?2500, వృద్ధులకు/వికలాంగులకు పెన్షన్ పెంపు, విద్యార్థినులకు స్కూటీలు, రైతులకు గిట్టుబాటు ధర వంటి ఏ హామీ కూడా ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. బస్సు చార్జీలు భారీగా పెంచడం, గ్రామాలు-పట్టణాలకు నిధులు విడుదల చేయకపోవడం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం ప్రజలపై అన్యాయమని పేర్కొన్నారు. ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే రోజులు దూరంలో లేవని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొంతల ప్రవీణ్, ఉపేందర్, పండుగ నాగరాజు, శ్రీనివాస్ గాంధీ, రాజ్ ప్రభాకర్, కుంభం అనిల్, హమీద్, బాలు, బీమారి సత్యం, శ్రీకాంత్, మేకల కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య,ఇల్లంతకుంట**




మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నవంబర్ 26 రోజు పురస్కరించుకుని విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాణం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు, ప్రజాస్వామ్య మూల్యాల ప్రాధాన్యత గురించి పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ కుమార్ ఉపన్యాసించారు.విద్యార్థులు రాజ్యాంగ అంశాలపై ప్రసంగాలు, వ్యాసరచన, పోస్టర్-ప్రదర్శన, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత రాజ్యాంగంలోని మూలాధికారాలు, విధులు, సమానత్వం, స్వాతంత్ర్యం, న్యాయం వంటి అంశాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, రాజ్యాంగం మన దేశానికి దిక్సూచిలాంటిదని, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య భావజాలం, పౌర బాధ్యతల పట్ల చైతన్యం పెంపొందించడం మా విద్యాసంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. తదనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్, బాలకృష్ణ, ఏబీన్, ఘని, రాజేందర్, మహేందర్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రామ ఆసుపత్రిలో పిల్లలకు ఆధునిక వైద్య సేవలు

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ జగన్ మోహన్ రావు ఆసుపత్రిలో బుధ వారం చిన్న పిల్లల వైద్య సేవలను నూతనంగా ప్రారంభించారు. బుధవారం శ్రీ రామ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతులతో కూడిన సేవలను మండల ప్రజలకు అందుబాటులో వుండాలానే దృక్పథంతో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వైద్యుడు ఎ. వీరేష్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశువు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు అత్యాధు నిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మండల ప్రజలు ఈ సేవలను అందుబాటులో వుంచేందుకు ఏర్పాటు చేసినట్లు డా.జగన్ మోహన్ రావు తెలిపారు. గత 35 సంవత్సరాలనుండి మండల ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్, ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ చిట్టీ కిషన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అయ్యా న్నగారి సత్యారెడ్డి, నాయకులు చిట్టీ ఆనందరెడ్డి,కూనబోయిన బాలరాజు, చల్ల నారాయణ, ఎండి సాదుల్, బాబు సింగ్, గొడుగు నర్సయ్య, ఒగ్గు రమేష్, వినయ్, గజ్జెల రాజశేఖర్, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతి నిధులు, మహిళ నాయకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లేబర్ కోడ్‌లు కార్మిక వ్యతిరేకం

**- ఎల్ఐసి ఉద్యోగ సంఘం**

**సూర్య కరీంనగర్**

కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించాలంటూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా 26 నవంబర్ సందర్భంగా భోజన విరామ సమయ నిరసనలు చేపట్టింది. కరీం నగర్ ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో జరిగిన నిరసనలో డివిజనల్ ప్రధాన కార్యదర్శి వి.వామన్‌రావు మాట్లాడుతూ ఈ కోడ్‌లు స్థిర ఉపాధి అవకాశాలను పూర్తిగా దెబ్బతీస్తాయని, ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగ వ్యవస్థ ద్వారా నైపుణ్యంతో ఉన్న యువతిని పెపర్ న్యాప్‌కిన్ లా ఉపయోగించేసి పారేసే విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని విమర్శించారు. శతాబ్ద కాలంగా సాధించిన కార్మిక హక్కులను రద్దు చేసి కార్పొరేట్లకు దారి తీసే ఈ కోడ్‌లను యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.నిరసన కార్యక్రమానికి సికింద్రాబాద్ డివిజన్, సిటీ బ్రాంచ్-1 ఉద్యోగులు భారీగా హాజరయ్యారు. డివిజనల్ నాయకులు రామ్మోహన్ రావు, బసవేశ్వర్, శ్రీలత, బ్రాంచ్ యూనిట్ నాయకులు డి.శ్రీనివాస్, బి.శ్రీనివాస్,పెన్షనర్ల సంఘం నాయ కులు రాజేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# శంకరపట్నం పంచాయతీ ఎన్నికలపై ప్రధాన పార్టీల దృష్టి

## - రాజకీయ వేడి చుట

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో పల్లె రాజకీయం కొత్త ఊపును సంతరించుకుంది. పార్టీ గుర్తుల్లేని ఎన్నికలైనా, గ్రామస్థాయిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్, భారాస, భాజపా పార్టీలు తమ వ్యూహాలను పునః సమీక్షిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే డిసిసి అధ్యక్షుల నియామకాలతో కీలక మార్పులు చేసి, గ్రామాల్లో బలాన్ని పెంచేందుకు శక్తిని కేంద్రీకరిస్తోంది. మహిళా ఓటర్లను ఆకర్షించే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, చీరల పంపిణీ, గృహ జ్యోతి పంచాయతీ ఎన్నికలలో తమకు అనుకూల ఫలితాలు ఇస్తాయని కాంగ్రెస్ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు ఉన్న బలమైన ఆధారం గ్రామాల్లో కూడా వర్తిస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. భారాస కూడా ఆ స్థానిక ఎన్నికలను కీలక అవకాశంగా చూస్తోంది. రహదారుల దుస్థితి, యూరియా కొరత, ప్రభుత్వం పై పెరుగుతున్న అసంతృప్తి ఈ అంశాలు గ్రామీణ ఓటర్లలో మార్పు సంకేతాలు ఇస్తున్నాయని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడు తున్నారు. ఫలితంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్న భావన బలపడుతూ తమ అభ్యర్థులకు ప్రజానీకం మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నారు. భాజపా కూడా ఈ ఎన్నికలను తాము గ్రామాల్లో పట్టు సాధించేందుకు కీలక వేదికగా చూస్తోంది. కాంగ్రెస్, భారాస లపై ప్రజల్లో ఉన్న అసమ్మతి తమకు అవకాశాలను తెరుస్తుందని భాజపా భావిస్తోంది. బూత్ స్థాయిలో బలగాలను కట్టుదిట్టం చేస్తూ, గ్రామాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడటానికి కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా షెడ్యూల్ వెలువడడంతో పల్లెల్లో రాజకీయ చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. "ఎవరు గెలుస్తారు...?", "మన గ్రామానికి ఏ అభ్యర్థి మేలు చేస్తాడు...?" అన్న ప్రశ్నలు ప్రతి చర్చలో హోరెత్తుతున్నాయి. వ్యక్తిగత చరిష్మా, గ్రామానికి చేసిన సేవలు, సామాజిక వర్గ సమీకరణ, ఆర్థిక బలం అన్ని కలిసి ఈ ఎన్నికల్లో ప్రధాన అంశాలుగా మారాయి. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం పోటీ పడే ఆశావహులు, తమ అనుచరులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల వేడి పెంచుతు న్నారు. గ్రామాల్లో రాజకీయ వాతావరణం రోజురోజుకీ రసవత్తరంగా మారుతోంది. మొత్తం మీద శంకరపట్నం మండలంలో పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితమైనా, పార్టీల ప్రతిష్ఠ, వ్యూహాలు, ఓటర్ల అంచనాలు... ఇవి మూడు కలిసి ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

## నూతనోత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్

**సూర్య కరీంనగర్**



క్రీడల ద్వారా విద్యార్థులకు వినో దంతో పాటు ఒత్తిడి నుండి ఉప శమనం కలుగుతుందని తద్వారా వారు విజయాలను చాలా సుల వుగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేం దర్ రెడ్డి అన్నారు. స్థానిక వావి లాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ స్పోర్ట్స్ మస్త్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని మరియు వారికి వివిధ క్రీడల గురించి సమగ్రంగా తెలియపరచవలసిన అవసరం ఎంతగానో ఉందని దీని ద్వారా విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహాన్ని అం దించాలని వారు సూచించారు. తల్లి తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించాలని విజయం సాధించే విధంగా ప్రేరేపించాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖో-ఖో,కబడ్డి, హ్యాండ్బాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్,క్రికెట్, బ్యాడ్మింటన్, టెన్నికా యిట్ తదితర పోటీలను నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముందు వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, వ్యాయమ ఉపాధ్యా యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహన న్యాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలోని న్యాయ కళాశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని సెమినార్ హాల్లో జరిగింది. రాజ్యాంగ దినోత్సవాన్ని గౌరవం, ఉత్సాహంతో ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సెషన్స్ ప్రిన్సిపాల్ శివ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, దాని మూలాలను గుర్తించి, ఆధునిక పాలన, సమాజంలో దాని నిరంతర ఔచిత్యాన్ని నొక్కి చెబుతూ కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్ర మంలో న్యాయ కళాశాల అధ్యాపకులు డా.వెంకట్ కన్నా, అనిల్ సింగ్, అరుణ్ సింగ్, రజని, ప్రియా రాఘవేంద్ర గాయ కళాశాల విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డా.జాఫర్,డా.హుమేరా,డా.నజీముద్దీన్ మునవర్, డా.యశ్వంతరావు,డా.లక్ష్మీనారాయణ,డా.కృష్ణకుమార్,డా.ప్రదీప్, డా.రమేష్ సావిత్రి,డా.పావని అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న భక్తులపై హోంగార్డులు మర్యాదగా ప్రవర్తించాలి

**- ఈవో ఎల్ రమాదేవి**

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి అను బంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ఆలయ ఈవో ఎల్ రమాదేవి పలు సూచన లు చేశారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డ్యూటీ పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, భక్తులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు.

## భీమేశ్వరాలయ హుండీ లెక్కింపు

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. ఈ లెక్కింపులో హుండీ ఆదాయం రూ. 94,29,209 వచ్చినట్లు ఈవో ఎల్ రమాదేవి పేర్కొన్నారు. మిశ్రమ బంగారం 067 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి కిలోలు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోమ్ గార్డులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి సర్వసభ్యులు పాల్గొన్నారు.



## రైతులు ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చు




**సూర్య, చొప్పదండి**

ఇండియన్ పోటాష్ లిమిటెడ్ కంపెనీ చొప్పదండి సొసైటీలో ఎరువుల సమతుల్య వినియోగం కోసం పీఎం ప్రణాం కిసాన్ సంగోష్టిని నిర్వహిం చింది. చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ,జిల్లా ఉద్యాన వన అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటకు అనేక రకాలైన ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. రైతులు ఇటువంటి సబ్సిడీలను వినియోగించుకొని విరివిగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. దీనివల్ల రైతులకు సంవత్సరానికి లక్ష యాభై నుంచి రెండు లక్షల ఆదాయం ఎకరాకి కలుగుతుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని వివరించారు. మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం ఉండదని నాలుగో సంవత్సరం నుంచి ఆదాయం ప్రారంభమవుతుందని తెలిపారు. ఐపీఎల్ రాష్ట్ర మేనేజర్ మిస్టర్ జాఫర్ మక్బూల్ మాట్లాడుతూ ఐపీఎల్ కంపెనీ రైతులకు అన్ని రకాలైన ఎరువులు అతి తక్కువ ధరలకు అందిస్తుందని రైతులు తమ ఇష్టానుసారం ఎరువులు అధికంగా వాడకుండాను భూసార పరీక్షలు చేసుకుని పరీక్షల్లో సూచించిన విధంగా ఎరువులు వాడాలని సూచించారు. జీవ ఎరువులను కూడా వినియోగించుకోవాలని రైతులకు వివరించారు. జిల్లా మేనేజర్ నిఖిల్ మెరుగు ,అగ్రనామిస్ట్ పీ. కృష్ణ ప్రణీత్‌తో పాటు సొసైటీ కార్యదర్శి కె. తిరుపతి రెడ్డి, సమావేశం లో పాల్గొని సమతుల్య ఎరువుల పంటకు సరైన మోతాదులో ఎరువుల వాడకం గురించి వివరిం చారు. ఉద్యానవన మండల అధికారి రోహిత్ ఆయిల్ ఫామ్ సాగులో లాభనష్టాలను మేలుకోలు రైతులకు అర్థమయ్యే విధంగా వివరించారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో గాలిపల్లి స్కూల్ బాలికల జట్టు

**సూర్య ఇల్లంతకుంట**

చందుర్తి మండలం లోని చెక్కపల్లిలో జిల్లా కబడ్డీ అసో సియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా వారి ఆధ్వర్యంలో సీని యర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో బాలికల విభాగం లో మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచారు. విజయం సాధించిన బాలికల జట్టు ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యా యుడు సాన బాబు, ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోనికారి నరేష్ ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

## గుర్తుతెలియని పురుషుని మృతదేహం లభ్యం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ గ్రామీణ మండలం చెర్లబుత్కూర్ గ్రామంలోని ఒక వ్యవసాయ బావిలో ఒక గుర్తుతెలియని పురుషుని మృతదేహం లభ్యమైంది అని కరీం నగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మృతునికి వయసు సుమారు 40 నుండి 45 సంవత్సరాలు,పూర్తి చేతుల చొక్కా (ఫుల్ టీ-షర్ట్), బెల్ట్‌తో బ్యాగీ ప్యాంట్ ధరించిన బట్టలు,కాళ్లకి హిల్సన్ గమ్‌బూట్స్ (కాంక్రీట్ పనికి వాడేవి)ఉన్నాయి. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టగలిగితే లేదా ఏదైనా సమాచారం ఉంటే వెంటనే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తెలియ జేయాలని తెలిపారు. సంప్రదించ అధికారుల వివరాలు ఎ.నిరంజన్ రెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్..మొబైల్: 8712670764,టి. నరేష్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్. మొబైల్: 87125 74753, ఎ. లక్ష్మారెడ్డి సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మొబైల్: 90008 84443 లకు ఫోన్ చేయాలని కోరారు.

## బలహీన వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి నేత ప్రతాప రామకృష్ణ**

**సూర్య,చొప్పదండి**



రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలను మోసం చేసిందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. చొప్పదండి పట్టణంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. పార్టీకి తెలంగాణలో బలమైన ప్రతి పక్ష పార్టీగా బిజెపి నిలుస్తుందని స్థానిక సంస్థలలో అన్ని స్థానాలలో పోటీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. బీజేపీ లో ఉన్నవారు సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారని విలువలు కలిగి ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. గ్రామ పంచాయతీలకు 10 లక్షలు అభివృద్ధినిధులు మోడీ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. చొప్పదండి,రామడుగు, గంగాధర మండలాలలో మొదటి విడతగా ఎన్నికలను నిర్వహిస్తున్నారని అన్ని స్థానాలలో బిజెపి అభ్యర్థులను నిలుపుతామని ప్రజలు బిజెపి కి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్, కొలగాని శ్రీనివాస్, మాజీ సర్పంచులు గంటల రమణారెడ్డి,గుడిపాక సురేష్ మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్,గొల్ల గట్టయ్య,మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, భూమిరెడ్డి, చల్ల అనుష్, కాయిత సాయి,జక్కుల అంజయ్య, మహేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి...

**సూర్య వీర్లపల్లి**

వీర్లపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బీ.ఆర్. అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.